తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

గురువారం

13 మార్చి 2025

సంపుటి : 257

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా

## గవర్నర్ ప్రసంగం

- గవర్నర్ చేత అన్నీ అబద్దాలు చెప్పించాలి
- పంటలు ఎండుతున్నా ఎక్కడా ప్రస్తావన లేదు
- మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్,తరంగాలు:** గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు.

-మిగతా 3 లో



విద్యారంగానికి

## పెద్దపీట వేస్తున్నాం


లెక్చరర్లు కళాశాలను తీర్చిదిద్దాలి

- ప్రభుత్వ విద్యారంగం తీరు అధ్వాన్నం
- ప్రైవేటు రంగంతో పోటీపడలేక పోతున్నారు
- గత పాలనలో నిరుద్యోగ సమస్య తీవ్రం
- అధికారంలోకి రాగానే 55 రోజుల్లో నియామకాలు
- ఉద్యోగ నియామకపత్రాలు అందించిన సీఎం రేవంత్



**హైదరాబాద్,తరంగాలు:** తెలంగాణలోని ఇంటర్ కాలేజీలను గొప్పగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత జూనియర్ లెక్చరర్ల మీద ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు

-మిగతా 3 లో




అభివృద్ధి, ప్రగతివైపు

## తెలంగాణ అడుగులు

- రైతుల అభివృద్ధికి అనేక రకాల చర్యలు
- రుణమాఫీ, రైతుభరోసా వంటి పథకాల అమలు
- రికార్డు స్థాయిలో 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి
- తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉంది
- గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచింది
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు
- తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ప్రసంగం
- సభకు హాజరైన విపక్షనేత కేసీఆర్

**హైదరాబాద్,తరంగాలు:** అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు వేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రశంసించారు. మా ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణకు రైతులే ఆత్మ అని, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని,

-మిగతా 3 లో



## 19న బడ్జెట్.

- మార్చి 27 వరకు అసెంబ్లీ సమావేశాలు
- 17,18 తేదీల్లో బీసీ రిజర్వేషన్లపై చర్చ
- 19న బడ్జెట్..21,22 తేదీల్లో చర్చ
- బీఏఎసి సమావేశంలో నిర్ణయం

**హైదరాబాద్,తరంగాలు:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మార్చి 27 వరకు జరుగుతాయి. 14న హోలీ, 16న ఆదివారం, 20, 23న సెలవులు ఉన్నాయి. ఈ నాలుగు రోజులు మినహాయించి 12 రోజులు సమావేశాలు జరగబోతున్నాయి. చాలా రోజుల

-మిగతా 3 లో



20రోజుల పాటు

## అసెంబ్లీ జరపాలి

- బీఏసీ సమావేశంలో డిమాండ్ చేశాం
- మాజీ మంత్రి హరీష్ రావు వెల్లడి

**హైదరాబాద్,తరంగాలు:** కనీసం 20 రోజులు అసెంబ్లీ నడపాలని బీఏసీలో డిమాండ్ చేశామని బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. బీఏసీ సమావేశం తర్వాత మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాజీ మంత్రి మాట్లాడుతూ.. ప్రశ్నా పత్రాలు లీక్ అయినట్లు.. అసెంబ్లీ బిజినెస్ ముందే లీక్ అవటంపై అభ్యంతరం తెలిపామన్నారు. ప్రతిపక్షాలకు మైక్

-మిగతా 3 లో



## తెలంగాణలో మండే కాలం

- ఎండల తీవ్రత పెరుగుతోంది
- వాతావరణశాఖ హెచ్చరిక

**హైదరాబాద్,తరంగాలు:** మార్చి 13 నుంచి తెలంగాణలో ఎండలు కాక పుట్టించనున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. వేడి గాలులతో, వడగాల్పులతో వాతావరణం మార్చిలోనే మే నెల ఎండలను

-మిగతా 3 లో

## అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరు

స్వాగతించిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

**హైదరాబాద్,తరంగాలు:** బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీకి హాజరయ్యారు. దాదాపు 50 నిమిషాలు ముందుగానే అసెంబ్లీకి వచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్వాగతం పలికారు. అయితే గత పదిహేను నెలలుగా ప్రధాన ప్రతిపక్షనేతగా కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదన్న విమర్శల నేపథ్యంలో.. ఈసారి అసెంబ్లీకి హాజరుకావాలని నిర్ణయించుకున్నారు.

-మిగతా 3 లో



## ప్రజావాణి సమస్యల పరిష్కారానికి కృషి

హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

**హైదరాబాద్,తరంగాలు:** ప్రజావాణి ద్వారా సమస్యల పరిష్కారానికి హైడ్రా చేస్తున్న కృషిని కమిషనర్ రంగనాథ్ వివరించారు. ఒకప్పటి చెరువుల పరిస్థితి, ఇప్పటి పట్టణీకరణ, హైడ్రా చేస్తున్న పనులపై బుధవారం ఆయన ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రజావాణికి నేరుగా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఆన్‌లైన్‌లో కూడా

-మిగతా 3 లో



# తొందరగా పిల్లలను కనండి


పెళ్లయిన జంటకు ఉదయనిధి సూచన



**చెన్నై,తరంగాలు:**
లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో తమిళనాడు గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తోన్న సంగతి తెలిసిందే. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే, రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని అక్కడి నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా ఉదయనిధి 72 మంది జంటలకు సామూహిక వివాహాలు జరిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. అయితే ఎక్కువ మందిని మాత్రం కనొద్దని సూచించారు. ‘ 2026 తర్వాత అమల్లోకి వచ్చే ఈ డీలిమిటేషన్ పక్రియ జనాభా ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాలను తిరిగి రూపొందిస్తుంది. రాష్టాల్లోని జనాభాకు సరైన ప్రాతినిధ్యం లభించేలా పార్లమెంటులో , అసెంబ్లీల్లో సీట్లుండేలా చూసే పక్రియలో ఎక్కువ సీట్లు ఇవ్వాలంటే , కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు జనాభా సంఖ్యను పర్యవేక్షిస్తోంది. తమిళనాడుతోసహా దక్షిణాది రాష్టాలు దశాబ్దాలుగా జననాల రేటను నియంత్రిస్తూ వస్తున్నాయని, దీని మూలంగా పార్లమెంటరీ ప్రాతినిధ్యంలో వాటి వాటా తగ్గే అవకాశం ఉంది ‘ అని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తమిళనాడు నుంచి 39 మంది ఎంపీలు ఉన్నారని, రాష్ట్ర జనాభబూ 7 కోట్లు కాబట్టి , డీలిమిటేషన్ పక్రియ అమల్లోకి వస్తే ఆ సంఖ్య 31 కి తగ్గుతుందని ఆయన అన్నారు. అయితే ఎక్కువ జనాభా ఉన్న ఉత్తరాది రాష్టాలు మాత్రం 100 కు పైగా సీట్లు పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీని ప్రకారం చూస్తే రాష్ట్ర జనాభా కూడా అధికంగా ఉండాలని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# 30 రోజుల కాల్పుల విరమణకు అంగీకరించిన జెలెన్‌స్కీ

**జెద్దా,తరంగాలు:**



ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కాల్పుల విమరణ కు అంగీకరించినట్లు తెలుస్తోంది. అమెరికా చేసిన ప్రతిపాదనకు ఆయన ఆమోదం తెలిపారు. తక్షణమే 30 రోజుల పాటు కాల్పుల విమరణ పాటించాలని అమెరికా తన ప్రతిపాదనలో పేర్కొన్నది. సౌదీ అరేబియాలోని జెద్దాలో అమెరికా ప్రతినిధులతో ఉక్రెయిన్ బృందం జరిపిన చర్చల్లో ఈ ఒప్పందం కుదిరింది. రెండు దేశాల సీనియర్ అధికారుల భేటీ తర్వాత ప్రకటన రిలీజ్ చేశారు.కాల్పుల విరమణ ఒప్పందాన్ని రష్యాకు చేరవేస్తామని అమెరికా తెలిపింది. అయితే ఉక్రెయిన్‌పై విధించిన ఆంక్షలను ఎత్తివేయనున్నట్లు అమెరికా వెల్లడించింది. ఇంటెలిజెన్స్ షేరింగ్, సెక్యూర్టీ సహకారం ఇవ్వనున్నట్లు తెలిపింది. శాంతి దిశగా అడుగులు వేసేందుకు రెండు దేశాలకు చెందిన ప్రతినిధులు మళ్లీ చర్చలు చేపట్టనున్నారు. చర్చల ప్రక్రియలో రష్యా ప్రమేయాన్ని అమెరికా ఆశిస్తున్నది. అలాగే ఆ ప్రక్రియలో యురోపియన్ దేశాలు ఉండాలని ఉక్రెయిన్ కోరుతున్నది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, నేషనల్ సెక్యూర్టీ అడ్వైజర్ మైక్ వాల్జ్.. ఉక్రెయిన్ అధికారులతో జరిగిన భేటీలో పాల్గొన్నారు. ఉక్రెయిన్ బృందంలో అధ్యక్షుడు జెలెన్‌స్కీ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా ఉన్న ఆండ్రీ యెర్మాక్, విదేశాంగ మంత్రి ఆండ్రీ సైబిహ, డిఫెన్స్ మంత్రి రుస్తెం ఉమెరోవ్, ఇతరులు ఉన్నారు. సౌదీ విదేశాంగ మంత్రి ఫైసల్ బిన్ ఫర్హాన్ అల్ సౌద్ కూడా మీటింగ్‌లో పాల్గొన్నారు. ఉక్రెయిన్‌తో తాత్కాలిక కాల్పుల విరమణకు రష్యా అంగీకరిస్తుందన్న అభిప్రాయాన్ని అమెరికా మంత్రి మార్కో రూబియో వ్యక్తం చేశారు. ఒప్పందంపై రియాక్ట్ అయిన జెలెన్‌స్కీ.. ఒకవేళ రష్యా అంగీకరిస్తే, తక్షణమే కాల్పుల విరమణ అమలులోకి వస్తుందన్నారు. త్వరలోనే రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ట్రంప్ కలుసుకోనున్నారు. ఆ భేటీలో షరతులపై తుది అంగీకారం జరిగే అవకాశాలు ఉన్నాయి.

# అమెరికా మద్యంపై 150 శాతం సుంకం విధిస్తున్న భారత్

**న్యూయార్క్ ,తరంగాలు:**



డోనాల్డ్ ట్రంప్ సుంకాల యుద్ధం నేపథ్యంలో.. ఇండియాపై శ్వేత సౌధం కీలక ఆరోపణ చేసింది. అమెరికా మద్యం, వ్యవసాయ ఉత్పత్తులపై .. భారత్ అధిక స్థాయిలో సుంకాలు వసూల్ చేస్తున్నట్లు చెప్పింది. అమెరికన్ మద్యంపై భారత్ 150 శాతం దిగుమతి సుంకాన్ని వసూల్ చేస్తున్నట్లు వైట్‌హౌజ్ ప్రెస్ కార్యదర్శి కరోలిన్ లివిట్ తెలిపారు. అమెరికా వస్తువులపై వివిధ దేశాలు విధిస్తున్న సుంకాలకు సంబంధించిన గణాంక వివరాలను ఆమె వైట్‌హౌజ్‌లో మీడియాకు వెల్లడించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. అమెరికా మద్యంపై ఇండియా భారీగా సుంకాన్ని వసూల్ చేస్తుందన్నారు.

# పాక్‌లో రైలు హైజాక్ కేసు

**-30 మంది మిలిటెంట్లను హతమార్చిన బలగాలు**



**లాహోర్,తరంగాలు:**
పాకిస్థాన్‌లో రైలు హైజాక్ ఘటనలో బలోచ్ వేర్పాటువాదుల చెర నుంచి దాదాపు 190 మంది ప్రయాణికులను భద్రతాబలగాలు రక్షించాయి. అలాగే 30 మంది మిలిటెంట్లను మట్టుపెట్టాయని స్థానిక వార్తా సంస్థలు పేర్కొన్నాయి. అయితే మిలిటెంట్లు ఐదు వేర్వేరు ప్రాంతాల్లో 200 మందిని బంధించినట్లు పాకిస్థాన్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. బలోచిస్థాన్ ప్రావిన్సులోని పర్వతప్రాంతమైన క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులోని పెషావర్‌కు జాఫర్ ఎక్స్‌ప్రెస్ (ఏజౌజీస ఇలూసఃబబ) వెళ్తున్న సమయంలో ఈ హైజాక్ ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. రైల్లోని తొమ్మిది బోగీల్లో 400 మంది ప్రయాణికులున్నారు. అలాగే రైల్లో ఉన్న బలోచ్ మిలిటెంట్లు చిన్న బృందాలుగా విడిపోయి ఉండటంతో.. ఆపరేషన్ కష్టతరంగా మారినట్లు భద్రతా వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే.. బలోచ్ తిరుగుబాటుదారులు అఫ్గానిస్థాన్‌లోని తమ కీలక నేతతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల సహాయ మంత్రి వెల్లడించారు. హైజాక్‌లో మొత్తం 70 నుంచి 80 మంది వేర్పాటువాదులు పాల్గొన్నారంటూ మీడియాతో మాట్లాడారు. ఈ ఘటన నేపథ్యంలో బలోచిస్థాన్‌కు రాకపోకలు సాగించే అన్ని రైళ్లను ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేసింది. సైన్యం కిడ్నాప్ చేసిన రాజకీయ ఖైదీలు, ఉద్యమకారులు, అదృశ్యమైన వ్యక్తులను 48 గంటల్లోగా విడిచిపెట్టాలని బలోచ్ లిబరేషన్ ఆర్మీ డిమాండ్ చేస్తోంది. లేకపోతే తమ బందీలుగా ఉన్న వారిని చంపేస్తామని బెదిరిస్తోంది. అంతేకాదు.. రైలును కూడా ధ్వంసం చేస్తామని చెబుతోంది.

# భారత్-పాక్ సరిహద్దుల్లో విద్యుత్ ప్రాజెక్టు

**-సభలో చర్చ..ప్రభుత్వ తీరుకు నిరసనగా వాకౌట్**



**న్యూఢిల్లీ,తరంగాలు:**
భారత్, పాకిస్తాన్ సరిహద్దుకు చేరువలో పునరుపయోగ విద్యుత్ ప్రాజెక్టుకు అనుమతి మంజూరుపై బుధవారం లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు, ముఖ్యంగా కాంగ్రెస్, డిఎంకె సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి ’సంతృప్తికర సమాధానం రాకపోవడంతో’ వారు ఆతరువాత సభలో నుంచి వాకౌట్ చేశారు. కాంగ్రెస్ సభ్యుడు మనీష్ తివారీ ప్రశ్నోత్తరాల సమయంలో ఒక అనుబంధ ప్రశ్న అడుగుతూ, జాతీయ భద్రత, ఇంధనశక్తి భద్రత కలసి సాగవలసి ఉంటుందని అన్నారు. పునరుపయోగ విద్యుత్ ప్రాజెక్టు అంతర్జాతీయ సరిహద్దు (ఐబి)కి ఒక కిలోమీటర్ సమీపం వరకు ఏర్పాటు అవుతుందని ఆయన చెప్పారు. భద్రత ప్రొటోకాల్ ప్రకారం, ఏ భారీ మౌలికవసతుల కల్పన ప్రాజెక్టు అయినా ఐబికి కనీసం పది కిలోమీటర్ల దూరంలో ఉండాలని ఆయన అన్నారు. ప్రతిపాదిత ప్రాజెక్టుకు ఏ సడలింపు అయినా మంజూరు చేశారా అని తివారీ అడిగారు. ఏ ప్రతిపాదనకైనా అనుమతులు, లైసెన్సులు కేంద్రం, రాష్ట్రం, సంబంధిత ఏజెన్సీల నుంచి ఆమోదం పొందిన తరువాతే మంజూరు అవుతుంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. దేశంలో పునరుపయోగ విద్యుత్ ఉత్పత్తి పట్ల ప్రభుత్వం ఆసక్తితో ఉందని నూతన, పునరుపయోగ విద్యుత్ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలియజేశారు. లైసెన్సుల జారీకి, అనుమతి మంజూరుకు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సంబంధిత ఏజెన్సీల నుంచి ఆమోదముద్ర కోరినట్లు మంత్రి తెలిపారు. మంత్రి సమాధానంతో సంతృప్తి చెందని కాంగ్రెస్ సభ్యులు జాతీయ భద్రతపై నినాదాలు చేసి, సభ మధ్యంలోకి దూసుకుపోయారు. వారు డిఎంకె సభ్యులతో పాటు ఆతరువాత వాకౌట్ చేశారు.

# అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలి

**-ప్రతి విషయంలోనూ అవగాహనతో ఉండాలి**
**-విపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలి**
**-సిఎల్‌పి భేటీ సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు**



**హైదరాబాద్,తరంగాలు:**
అసెంబ్లీ సమావేశాలకు అందరు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రతిపక్షాలు గందరగోళం చేసే ప్రయత్నం చేస్తాయని, సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. సభలో వ్యవహరించాల్సిన విధానంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ప్రజా ప్రభుత్వంలో ఇవి రెండో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలని, అత్యంత కీలకమైనవిగా సీఎం స్పష్టం చేశారు. ఈ 15నెలల్లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తిగా చర్చించుకునేందుకు ఈ సమావేశాల్లో అవకాశం ఉందన్నారు. సభ్యులందరూ కచ్చితంగా రావాల్సిందేనని, ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలన్నారు. సమావేశాల్లో సభ్యులంతా సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. అంశాల వారీగా ప్రిపేర్ అయి సభకు రావాలని తెలిపారు. సభ్యుల హాజరుపై ప్రభుత్వ విప్‌లు పర్యవేక్షించాలని సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీని నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ సందర్భంగా సీఎం అసహనం వ్యక్తం చేశారు. హాజరైతేనే సభలో ఏం జరుగుతుందో తెలుస్తుందన్నారు. సీఎల్పీ భేటీలో మాట్లాడుతుండగా బయటకు వెళ్లిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌పై సీఎం అసహనం వ్యక్తం చేశారు. కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ’చాలామంది సీరియస్ గా పనిచేయట్లేదు. ఒకసారి గెలవడం గొప్పకాదు. మరోసారి అసెంబ్లీకి రావడమే గొప్ప. చాలా మంది బీఆర్ ఎస్ పట్ల సైలెంట్ గా ఉంటున్నారు. అలా చేస్తే మీ మీద అభ్యర్థిని పెట్టరు అనుకుంటున్నారా.. అలా అస్సలు ఊహించుకోకండి. వాళ్ల గురించి నాకు బాగా తెలుసు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత అన్నింటికీ ధైర్యంగా ముందుకెళ్లాలి’ అంటూ చెప్పుకొచ్చారు సీఎం రేవంత్. మీటింగ్ మధ్యలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ బయటకు వెళ్లడంపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. ’ఓ వైపు నేను ఇంత సీరియస్ గా మాట్లాడుతుంటే అతనేంటి అలా వెళ్తున్నారు. ఇంత నాన్ సీరియస్ గా ఉంటే ఎలా.. మనం మరోసారి గెలవాలంటే చాలా సీరియస్ గా పనిచేయాల్సిందే. రాజకీయాలు అంటే పిల్లలాటలు కాదు. అందరం కలిసి పనిచేస్తేనే మరోసారి మన ప్రభుత్వం వస్తుంది. కొందరి వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు రావొద్దు. ఇక నుంచి అందరూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలి. వచ్చే నెల 6వ తేదీ నుంచి అన్ని జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి లంచ్ మీటింగ్ పెట్టుకుందాం. అందరి పనితీరుపై చర్చిద్దాం’ అంటూ సీరియస్ గా క్లాస్ తీసుకున్నారు.

RNI. TELTEL / 2022 / 83463
తరంగాలు
Tharangalu Daily News Paper

# విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నాం

(మొదటి తరువాయి)

వేగంగా చేపట్టిందన్నారు. గత ప్రభుత్వం సాగదీసి నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైందని.. కానీ తాము మాత్రం 55 రోజుల్లోనే నియామకాలు పూర్తి చేశామని రేవంత్ చెప్పుకొచ్చారు. కొత్తగా ఉద్యోగాలు పొందిన 1292 మంది జూనియర్ లెక్చరర్లకు, 240 మంది పాలిటెక్నికల్ లెక్చరర్లకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరమన్నారు. కొత్తగా నియామకమైనవారు తెలంగాణ భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని సూచించారు. ఉద్యోగాలపై కోర్టుల్లో చిక్కుముడులు విప్పుతూ సమస్యలు పరిష్కరిస్తున్నా మన్నారు. తెలంగాణలో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలతో గవర్నమెంట్ విద్యాలయాలు పోటీ పడలేకపోవడం బాధాకరం అన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదువు చెప్పే వారికన్నా గవర్నమెంట్ లెక్చరర్లకే ఎక్కువ నాలెడ్జ్ ఉందని.. అయినా రిజల్ట్ వారికంటే తక్కువ రావడంపై శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రైవేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలను తీర్చి దిద్దాలని చెప్పుకొచ్చారు. ఒక ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగం వస్తే..ఆ కుటుంబ భవిష్యత్ మారిపోతుందని.. వారి కష్టాలన్నీ తొలగిపోతాయని వివరించారు. భవిష్యత్ లో మరిన్ని నోటిఫికేషన్లు ఇచ్చి తాము ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడటంలో నిరుద్యోగుల పాత్ర కీలకం అని గుర్తు చేశారు.ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాటల ప్రకారం 57,946 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గర్వంగా చెబుతున్నామన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అయినా మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అభివృద్ధి పథంలో నడిస్తే భవిష్యత్‌తరాల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగం కూడా ఒక కారణమన్నారు. తెలంగాణ సాధనలో నిరుద్యోగులది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోవడం వల్లే ఇప్పుడు నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని గ్రహించాలన్నారు. 55 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదని.. అది వారి భవిష్యత్‌కు పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మించబోతున్నామన్నారు. ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11000 కోట్లు కేటాయించామని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలన్నారు. ప్రపంచమంతా తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచానికే తెలంగాణ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలు మన దేశ ప్రతిష్టను పెంపొందిస్తాయని చెప్పుకొచ్చారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామన్నారు. బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామన్నారు. పారాలింపిక్స్ క్రీడాకారిణి దీప్తికి గ్రూప్-2 ఉద్యోగం ఇచ్చామని అన్నారు. కొంతమంది స్టేచర్ స్టేచర్ అని మాట్లాడుతున్నారని.. స్టేచర్ ఉందని విర్రవీగినవారు స్ట్రెచర్ మీదకు వెళ్లారన్నారు. స్టేచర్ అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదని తెలిపారు. కేసీఆర్ తమకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమే అని అన్నారు. ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుందన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారని.. క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా అని అంటున్నారని.. వాస్తవాన్ని ఎన్నాళ్ళు దాచిపెడతారని అన్నారు. తాను వాస్తవాలు చెబుతుంటే? దిగిపో దిగిపో అని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్‌లా అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. 'అబద్దాల ప్రాతిపదికన తాను రాష్ట్రాన్ని నడపను. వాస్తవాలు మీతో పంచుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తా. తెలంగాణలో భావితరాల భవిష్యత్ నిర్మాణానికి మీ సహకారం అవసరం. ఎంతసేపు సీఎం కుర్చీని లాక్కుంటామంటే ఎలా.. నన్ను పనిచేయనివ్వాలి కదా మీరు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రరభాకర్, కేశవరావు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, సిఎస్ శాంతికుమారి, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు

(మొదటి తరువాయి)

ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పతి చేసి దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని ప్రశంసించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ఉదయం గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రసంగించారు. తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదని, ఒక భావోద్వేగ ప్రాంతమని, స్థిరత్వం, దృఢ సంకల్పానికి గుర్తు తెలంగాణ అని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని, రైతులకు మద్దతివ్వడం వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని, దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని తెలియజేశారు. రైతులకు రుణమాఫీ చేశామని, ఇదే రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని, ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులకు అందిస్తున్నామని, రైతు నేస్తం అమలు చేస్తున్నామని, వరికి రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని, రైతుల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణి కల్పిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ వివరించారు. ఘనమైన సంస్కృతి నిలయం తెలంగాణ అని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి ఎందరో కృషి చేశారన్నారు. జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా చేసుకున్నామని తెలిపారు. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించుకున్నామన్నారు. తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ అని అన్నారు. ప్రజలే కేంద్రంగా పాలన కొనసాగుతోందని గవర్నర్ వెల్లడించారు. ల్గ÷తులకు మద్దతివ్వడం, వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. దేశంలోనే ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతులకు రుణమాఫీ చేశామని.. ఇదే రైతుల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 23.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు. ప్రజలే కేంద్రంగా పాలన సాగుతోందని, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు, మహిళలు, యువతకు అన్ని విధాలా సహకారం అందిస్తామని చెప్పారు. రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఘనమైన సంస్కృతికి నిలయం తెలంగాణ అని పేర్కొన్నారు. తెలంగాణ పురోగమించడమే కాదు.. రూపాంతరం చెందుతోందన్నారు. సమ్మిళిత, స్వయం సమృద్ధి, సాధికార తెలంగాణ విజన్‌తో పని చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సమృద్ధికి దిక్సూచిగా ఉండేలా తెలంగాణ నమూనా ఉండాలని, తెలంగాణ భౌగోళిక పాత్రమే కాదు.. ఒక భావోద్వేగమన్నారు. తెలంగాణ స్థిరత్వం, దృఢసంకల్పానికి గుర్తు అన్నారు.రైతుల స్వేదం, కష్టం మన ప్రజలను పోషిస్తోందన్నారు. 260లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తితో దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఇది మన రైతుల స్థిరత్వం, అంకిత భావానికి ఓ సాక్ష్యమన్నారు. రూ.2లక్షల పంట రుణమాఫీని అమలు చేస్తున్నట్లు గవర్నర్ పేర్కొన్నారు. ఇది ప్రభుత్వం చేసిన వాగ్దానాల నిర్దిష్ట కాల అమలుకు సాక్ష్యమన్నారు. రైతు భరోసా కింద నేరుగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా యువతకు సాధికారత లభిస్తోంది. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అగ్రశ్రేణి శిక్షణ అందుతోంది. సివిల్ సర్వీసు పరీక్షల ఆశావహుల కోసం రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం తెచ్చాం. గతేడాది 55 వేల మందిగా పైగా యువత పభుత్వోద్యోగాలు పొందారు. ఆరోగ్యశ్రీ పథకం కవరేజీ రూ.10 లక్షల వరకు పెంచాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ప్రతిపాదించాం. ఎస్సీ ఉపవర్గీకరణ కోసం బిల్లును ప్రవేశపెట్టనున్నామని గవర్నర్ అన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ గురువారానికి వాయిదా పడింది.

## గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం

(మొదటి తరువాయి)

ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఈ ప్రభుత్వం, ఆరు గ్యారంటీల గురించి ఏమైనా కొత్త విషయాలు చెబుతారేమోనని అనుకున్నామన్నారు. 'గత 15నెలల పేలవమైన, అట్టర్‌లాప్ పరిపాలన గురించి ప్రాయశ్చిత్తం చేసుకునేవిధంగా గవర్నర్ ప్రసంగం ఉంటుందని భావించాం. ఇది గవర్నర్ ప్రసంగం లేదు. ఒకమాటలో చెప్పాలంటే గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా ఉంది తప్పా.. గవర్నర్ ప్రసంగంలా లేదు. గవర్నర్ నోటి వెంట ఒకటికాదు రెండు చాలా అబద్దాలు చెప్పించారు. గవర్నర్ నోటివెంట అసత్యాలు పలకాల్సి రావడంపై బాధపడుతున్నాం. కాంగ్రెస్ సర్కారు ఘోర వైఫల్యం వల్ల ఈ రోజు రాష్ట్రంలో రైతాంగం ఆందోళనలో ఉందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ పంటలు ఎండిపోతున్నయ్. ఇప్పటికే 480 పైచీలుకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కనీసం ఒక మాట రైతులకు స్వాంతన చేకూర్చే, ఉపశమనం, భరోసా ఇచ్చేమాట గవర్నర్ నోటినుంచి వస్తుందేమోనని ఆశించాం. పంటలు ఎండిపోకుండా కాపాడుతాం. పంటలకు నీరు ఇస్తాం. బుద్ధి తెచ్చుకున్నాం. ఇకనైనా బుద్ధితో మెదులుతామని చెప్పి ఒక్క మాట చెబుతారని అనుకున్నాం. వారి నోటివెంట ఒక్క మాట రాలేదు. అసలు ఈ రోజు వరకు రాష్ట్రంలోని ఏ గ్రామంలో కూడా 25శాతం నుంచి 30శాతానికి మించి రుణమాఫీ జరుగలేదు. దీనిపై పోయిన శాసనసభలో ప్రభుత్వాన్ని అడిగినం. సీఎం సొంత ఊరికి పోదామా? సొంత నియోజకర్గానికి పోదామా? ప్లేస్, సమయం మీ ఇష్టం.. ఊరు మీష్టం అని చెప్పాం. ఒక ఊరిలో వందశాతం రుణమాఫీ జరిగితే మేం అందరం రాజీనామా చేస్తామని చెప్పాం. కానీ, మళ్లీ ఈ రోజు గవర్నర్ నోటివెంట రుణమాఫీ అయిపోయింది.. లక్షలాది మంది రైతులు సంతోషంగా ఉన్నరని గవర్నర్‌తో అబద్దాలు చెప్పించి.. గవర్నర్ స్థాయిని సైతం దిగజార్చి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం తన భ్రష్టత్వాన్ని, నీచత్వాన్ని బయటపెట్టుకుంది' అంటూ కేటీఆర్ మండిపడ్డారు.

## అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరు

(మొదటి తరువాయి)

ఇందులో భాగంగా 50 నిమిషాలు ముందుగానే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్.. ముందుగా అసెంబ్లీ ఇన్నర్ లాబీలోని బీఆర్ఎస్ఎల్పీలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అధినేత సమావేశమయ్యారు. అయితే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినా పలువు పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలు సమయానికి సభకు రాలేదు. మంగళవారం జరిగిన ఎల్పీ సమావేశంలో బీఆర్ఎస్ సభ్యులంతా ముందుగానే అసెంబ్లీకి రావాలని కేసీఆర్ ఆదేశించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఆ పార్టీలోని పలువురు సభ్యులు మాత్రం తీరుమార్చుకోని పరిస్థితి.మరోవైపు బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ప్రతిపక్షనేత కేసీఆర్‌ను అశ్వారావుపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదినారాయణ కలిశారు. మర్యాదపూర్వకంగానే కేసీఆర్‌ను కలిశానని కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. గతంలో ఆదినారాయణ బీఆర్ఎస్‌లో పనిచేశారని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. అయితే అసెంబ్లీ లాబీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో మాజీ మంత్రి కేటీఆర్ (ఈనీసపాస ఓతినితిబబిాస ఐ÷ుఖీ) ముచ్చటించారు. ముఖ్యమంత్రి పేరు ఏంటంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదినారాయణను అడిగారు కేటీఆర్. రేవంత్ రెడ్డి అంటూ ఎమ్మెల్యే సమాధానం ఇచ్చారు. అయితే బీఆర్ఎస్ ప్రోడక్ట్ కాబట్టి సరైన సమాధానం చెప్పారంటూ కేటీఆర్ టీజ్ చేశారు. అయితే 2014 ఎన్నికల్లో అశ్వారావుపేట నుంచి బీఆర్ఎస్ తరవున ఆదినారాయణ పోటీ చేసిన విషయం తెలిసిందే.

# 20రోజుల పాటు అసెంబ్లీ జరపాలి

(మొదటి తరువాయి)

ఇవ్వొద్దని సీఎం స్వయంగా స్పీకర్‌ను బుల్డోజ్ చేస్తున్న విషయాన్ని బీఏసీలో లేవనెత్తామని తెలిపారు. సంఖ్యా బలాన్ని బట్టి బీఆర్ఎస్‌కు సభలో సమయం ఇవ్వాలని కోరామన్నారు. తమ విజ్ఞప్తికి అంగీకారం తెలిపారన్నారు. రైతాంగ సమస్యలు, తాగు సాగు నీటి సమస్యలపై చర్చించాలని కోరామని.. వివిధ ప్రాజక్టులు కూలిపోవటంపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశామన్నారు. మంత్రులు సభకు ప్రిపేర్ అయ్యి రావాలని కోరామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి స్పీకర్ చొరవ తీసుకుని నిధులు ఇప్పించాలని కోరినట్లు చెప్పారు. నదీ జలాల వినియోగంలో విఫలం రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఏసీలో చెప్పామన్నారు. ఏపీ నీళ్ళు తరలించుకుపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూసిందని విమర్శించారు. బిల్లులు చెల్లింపుకు 20 శాతం కమిషన్ విషయాన్ని అసెంబ్లీలో చర్చించాలని కోరినట్లు తెలిపారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవటం చర్చించాలని, బార్స్, వైన్స్, బెల్ట్ షాపులు పెంచటంపై చర్చించాలని కోరినట్లు చెప్పారు. ఎల్ఆర్ఎస్ ఉచిత హామీపై చర్చ జరపాలని డిమాండ్ చేశామన్నారుర. కాళేశ్వరం ప్రాజెక్టును కూలిన పిల్లర్‌ను కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారని బీఏసీలో చెప్పామన్నారు. నిరుద్యోగభృతి, జాబ్ క్యాలెండర్ పై అసెంబ్లీలో చర్చించాలని బీఏసీలో కోరినట్లు హరీష్ రావు వెల్లడించారు.

# 19న బడ్జెట్.

(మొదటి తరువాయి)

తర్వాత మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. బడ్జెట్ సమావేశాల్లో పాల్గొంటారని కెటిఆర్ ఇప్పటికే ప్రకటించారు. అటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును 15వ తేదీన ప్రవేశపెట్టబోతోంది. 17, 18వ తేదీల్లో బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేకంగా చర్చలు జరుపుతారు. కీలకమైన బడ్జెట్ ను 19వ తేదీన ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెడుతారు. 20వ తేదీన సెలవు కాబట్టి 21, 22వ తేదీల్లో బడ్జెట్ మీద చర్చిస్తారు. 24 , 25, 26వ తేదీల్లో పద్దులపై చర్చలు జరుపుతారు. చివరగా 27వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశ పెడుతారు. ఈ సమావేశాలు అత్యంత కీలకం కానున్నాయి. ఎందుకంటే బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం బీసీలంతా ఎదురు చూస్తున్నారు. ఈ బిల్లులో బీసీ రిజర్వేషన్ల కోటాపై స్పష్టత వస్తే కీలక పరిణామాలు చోటుచేసుకుంటాయి. అంతే కాకుండా కేసీఆర్ ఓడిపోయిన తర్వాత మొదటిసారి అసెంబ్లీలో ప్రసంగించబోతున్నారు. ప్రతిపక్షాలకు ధీటుగా సమాధానాలు చెప్పాలని రేవంత్ ప్రభుత్వం కసరత్తులు స్టార్ట్ చేసింది. కాబట్టి గతంలో జరిగిన సమావేశాల కంటే ఈ సమావేశాలు మరింత వేడెక్కడం ఖాయం. స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ అధ్యక్షతన జరిగిన బిఎఎసి సమావేశంలో అసెంబ్లీ పనిదినాలపై చర్చించారు. అసెంబ్లీలో స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈనెల 27 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. గురువారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టి.. దానిపై చర్చించి ఆమోదం తెలుపనున్నారు.


# ప్రజావాణి సమస్యల పరిష్కారానికి కృషి

(మొదటి తరువాయి)

చాలా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ రాబోతోందని తెలిపారు. ఎప్పటికప్పుడు ఫిర్యాదుల పరిష్కారం కోసం కృషి చేస్తున్నా.. ఇంకా 10వేలకు పైగా పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు.

# తెలంగాణలో మండే కాలం

(మొదటి తరువాయి)



తలపించనుంది. హైదరాబాద్ నగరంలో పగటి పూట ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానున్నాయి. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, యాదాద్రి, మెదక్, సిద్ధిపేట్, సిరిసిల్ల, కామారెడ్డి, జనగామ, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానుంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నారాయణ్ పేట్, వనపర్తి, గద్వాల్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుంచి 43 డిగ్రీల సెల్సియస్ వరకూ నమోదవుతుందని వాతావరణ శాఖ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎండలు మండుతున్నాయి. వేసవికాలం ప్రారంభమైన మొదట్లోనే టెంపరేచర్ 40 డిగ్రీలకు చేరువలో ఉంది. మరో రెండు నెలలు వేసవి కాలం ఉండడంతో ప్రస్తుత ఉష్ణోగతలను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గత మూడునాలుగు రోజుల నుంచి సూర్యాపేట జిల్లాలో నాలుగు ప్రాంతాల్లో 38 డిగ్రీలకు పైగా, 10 ప్రాంతాల్లో 37 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు వర్షాభావ పరిస్థితుల కారణంగా బోరుబావుల్లో నీరు తగ్గిపోయి పంటలు ఎండిపోతున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో సాధారణంగా 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. కానీ మార్చి రెండో వారంలోనే 35 డిగ్రీలకు చేరుకొని ఆ తర్వాత 40కి అటు ఇటుగా నమోదవుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మార్చి 4న 39.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అంతకుముందు వారం రోజులుగా సాధారణ ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ఈనెల 1న 33 డిగ్రీలు, 2న 35 డిగ్రీలు, 3న మరో రెండు డిగ్రీలు పెరిగి 37కు చేరింది. ఈనెల 4న ఏకంగా 39.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బుధవారం నాలుగు మండలాల్లో 38.03 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఎండాలను చూస్తున్న జనం రానున్న రోజుల్లో ఎలా ఉంటుందోనని భయపడుతున్నారు.

# సంపాదకీయం

## కాంగ్రెస్‌లో కోవర్టులు కొత్త వాస్తవమా?

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన సరిగా పనిచేయడం లేదని నలుగురైదుగురు కాంగ్రెస్ నేతలు తరుచూ ఢిల్లీ వచ్చి సోనియాగాంధీకి ఫిర్యాదు చేస్తూ ఉండేవారు. అప్పుడు ఢిల్లీలో కూడా కాంగ్రెస్ అధికారంలో ఉండేది కనుక పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఆమెను కలుసుకునేందుకు నేతలు క్యూలు కట్టేవారు. ఒక రోజు సోనియాగాంధీ లోక్ సభలోనే ఒక వర్కింగ్ కమిటీ సభ్యుడితో మాట్లాడుతూ 'ఇదేమిటి? వైఎస్‌పై ఎప్పుడూ ఏవో ఫిర్యాదులు వస్తున్నాయి' అని అడిగారు. 'మేడమ్, మీ పక్కన మన్మోహన్ సింగ్, ప్రణబ్ ముఖర్జీ, శరద్ పవార్, లాలూ ప్రసాద్ యాదవ్, చిదంబరం, నేనూ కూర్చున్నాం. మన్మోహన్ సింగ్ ఎప్పుడూ ఎన్నికల్లో నెగ్గలేదు. చిదంబరం ఎంపీగా ఉన్న తమిళనాడులో కాంగ్రెస్ ఎప్పుడూ అధికారంలోకి రాలేదు. శరద్ పవార్, లాలూ ప్రసాద్ యాదవ్ మన పార్టీ కాదు. ప్రణబ్ ముఖర్జీ నాలాగే మొదటి సారి ఎన్నికల్లో గెలిచారు. మీరు యూపీ నుంచి గెలిచారు కాని యూపీలో మన పార్టీ లేదు. పార్టీ పెద్దలు ప్రాతినిధ్యం వహిస్తున్న అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోతే, మరి కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకువచ్చిన వైఎస్ మీద ఫిర్యాదులు వస్తే ఆయన అధికారం ఎలా చలాయించాలో మనం చెప్పగలమా..' అని ఆయన జవాబిచ్చారు. అందుకు సోనియా నిజమే.. అని నవ్వుతూ అంగీకరించారు. మరునాడు సెంట్రల్ హాలు గుండా వెళుతుండగా ఒక మాజీ ఎంపీ ఆమె వెంటపడి వైఎస్‌పై ఏవో ఫిర్యాదులు చేయబోతే గట్టిగా మందలించారు. 'మీకు ఇదే పనా?' అని అడిగారు. దీనితో ఆయన ఖంగుతిని వెళ్లిపోయారు. మొదట్లో వైఎస్ మాటిమాటికీ ఢిల్లీ వచ్చి రాష్ట్ర పరిణామాల గురించి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చేది. ఎవరు ఏ లేఖలు రాసినా, ఫిర్యాదులు చేసినా ఆయనను పిలిపించేవారు. కాని ఆయన క్రమంగా తనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నవారిపై పై చేయి సాధించారు. వారి ఎత్తులకు పై ఎత్తు వేసేవారు. అధిష్ఠానం వద్ద తన నిర్ణయాల గురించి గట్టిగా వాదించేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటును బలంగా వ్యతిరేకించేవారు. ఒక సందర్భంలో తాను రాజీనామా చేసి బెంగళూరు వెళిపోతానని చెప్పినట్లు సమాచారం. తొలి రోజుల్లో తాను అంతరాత్మగా వ్యవహరించే కేవీపీ రామచందర్‌రావుకు రాజ్యసభ టికెట్ ఇప్పించుకోలేకపోయారు. కాని క్రమంగా అధిష్ఠానంపై పట్టు సాధించిన తర్వాత కేవీపీకి టికెట్ ఇవ్వాల్సి వచ్చింది. తన వర్గీయులకే ఎమ్మెల్యే టిక్కెట్లు ఇప్పించుకోగలిగిన శక్తి ఆయన సంపాదించారు.కాంగ్రెస్ రాజకీయాలు అప్పటికీ ఇప్పటికీ ఏమైనా మారాయా? అధిష్ఠానం విన్నా, వినకపోయినా ఇప్పటికీ ఢిల్లీ వచ్చి నేతల్ని కలుసుకుని ఫిర్యాదులు చేసేవారు మాత్రం మారలేదు. సోనియాగాంధీ పార్టీ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల ఇన్‌ఛార్జిల నివేదికలకు ఎక్కువ విలువ ఇచ్చేవారు. వారు మేనేజ్ అవుతున్నారంటే మార్చేసేవారు. కాంగ్రెస్ దాదాపు అన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నప్పుడు ఢిల్లీలో నిరంతరం అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ నేతల హడావిడి ఎక్కువగా ఉండేది. ప్రతి పార్టీ ప్రధాన కార్యదర్శి చుట్టూ రాష్ట్రాల నేతలు తిరిగేవారు. టికెట్ కోసం ఢిల్లీలో నేతల చుట్టూ ఎలా తిరగాల్సి వచ్చేదో ఇటీవల మాజీ కాంగ్రెస్ నేత గల్లా అరుణకుమారి తన ఆత్మకథలో రాశారు. ఒక నాయకుడు తానిచ్చిన కాగితాలు క్రింద విసిరికొట్టారని చెప్పారు. రాష్ట్ర సీనియర్ నేతల అంతర్గత రాజకీయాలు తన పుస్తకంలో స్పష్టంగా వివరించారు. కాంగ్రెస్ వివిధ రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిన తర్వాత కూడా కాంగ్రెస్ ఢిల్లీ నాయకత్వం పనిచేసే తీరు మాత్రం మారలేదు. కాంగ్రెస్ కూడా ఇప్పటి బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్‌ను కోరుకున్నట్లే లాగే వివిధ రాష్ట్రాల్లో తామే అధికారంలో ఉండాలని కోరుకునేది. 'బండి ముందుకు సాగాలంటే రెండు ఎద్దులు ఉండాలి. ఆ విధంగా కాక ఒకటి ఎద్దు, మరొకటి ఒంటె, గాడిద, కంచర గాడిదో అయితే బండి ముందుకు సాగదు..' అని రాజీవ్ గాంధీ స్వయంగా చెప్పారు. ఇటీవల రాహుల్‌గాంధీ గుజరాత్‌లో కాంగ్రెస్ ముఖ్యనాయకులతో సమావేశమైన తర్వాత తమ పార్టీలో సగం మంది నాయకులకు పైగా బీజేపీకి కోవర్టులుగా పనిచేస్తున్నారని చెప్పారు. అయితే రాహుల్‌గాంధీ చెప్పిందేమీ కొత్త విషయం కాదు. కాంగ్రెస్ పార్టీలో కోవర్టు సంస్కృతి ఎప్పటి నుంచో ఉన్నది. అధికారంలో లేనప్పుడు కాంగ్రెస్ నేతలు తమ పనులకోసం అధికారంలో ఉన్న తమ ప్రత్యర్థి పార్టీతో అంటకాగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. తెలంగాణలో కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు కొందరు కాంగ్రెస్ నేతలు ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొన్నారు. దిగ్విజయ్‌సింగ్ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న కాలంలో మధ్యప్రదేశ్‌లో చాలా మంది కాంగ్రెస్ నేతలు, ఆయన సోదరుడితో సహా బీజేపీలో చేరారు. 'ఇదేమిటి సార్..' అని అడిగినప్పుడు 'మరి వారంతా ఎలా బతకాలి? అధికారంలో లేనప్పుడు అధికారంలో ఉన్న పార్టీ నేతలతో చేతులు కలపడం అనేది మామూలే. మళ్లీ ఎన్నికలు వస్తున్నాయంటే ఒక విజిల్ వేస్తే వారంతా మళ్లీ మా పార్టీలోకి వస్తారు చూడండి..' అని నవ్వారు. ఆయన చెప్పిన విధంగా అయిదేళ్ల తర్వాత మళ్లీ దిగ్విజయ్‌సింగ్ సోదరుడితో పాటు బీజేపీలో చేరిన అనేకమంది కాంగ్రెస్ నేతలు మళ్లీ స్వంత పార్టీలోకి వచ్చారు. అయితే పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందన్న విశ్వాసం ఉన్నప్పుడే ఏ విజిల్ అయినా పనిచేస్తుంది. గుజరాత్‌లోనే కాదు, అనేక రాష్ట్రాల్లో నరేంద్రమోదీ ఇతర పార్టీల నేతల్ని ఎలా మచ్చిక చేసుకోవాలో, తన పార్టీని ఎలా విస్తరించాలో అన్న విషయంపై పట్టు సాధించారు. రాజకీయాల్లో అవసరాలు, ప్రయోజనాలు, ప్రలోభాలను అధిగమించి వ్యవహరించేవారు అరుదు. మొగల్స్, పోర్చుగీస్, డచ్, బ్రిటిష్ వారు దండయాత్రలు చేసి రాజ్యాలు కబళించినప్పుడు కూడా వారి అండకోసం స్థానిక రాజులు ప్రయత్నించిన ఉదంతాలు ఎన్నో. ఇప్పుడు పార్టీ నేతల్లో అత్యధికులు కాంట్రాక్టర్లు, వ్యాపారస్తులే. తమ సొంత ప్రయోజనాలకోసం ఇతర పార్టీ నేతలతో అంటకాగకూడదంటే వింటారా. వారు వింటారన్న గ్యారంటీ లేదుగాక లేదు. రాష్ట్ర రాజకీయాల్లో కూడా ఒకర్నొకరు ఓడించుకున్న, ఒకర్నొకరు పార్టీలో పైకి ఎదగకుండా అడ్డుకున్న సందర్భాలు అసంఖ్యాకం. ఉత్తరాంధ్ర రాజకీయాల్లో ద్రోణంరాజు సత్యనారాయణ, భాట్టం శ్రీరామమూర్తి మధ్య ఆసక్తికరమైన వైరం ఉండేది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డితో సహా అనేకమంది రాజకీయ నేతలు తమ స్వంత పార్టీ నేతల్నే ఓడించుకుని, తమ ముఖ్యమంత్రులనే గద్దె దించేందుకు ప్రయత్నించిన ఉదంతాలు ఎన్నో. మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు కూడా ఈ వెన్నుపోట్ల రాజకీయాలకు గురైనవారే. 1998లో పీసీసీ అధ్యక్షుడైన తర్వాత వైఎస్ ఈ విషయం పార్టీ సమావేశంలోనే అంగీకరించారు. 'నాతో సహా అందరం ఒకర్నొకరు ఓడించుకునేందుకు ప్రయత్నించాం. ఇకమీదట మనమెవరూ అలా చేయకూడదు. కాంగ్రెస్‌ను బతికించుకోవాలంటే మనమందరం కలిసి పనిచేయాలి. పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా గెలిపించేందుకు అందరం కృషి చేయాలి..' అని ఉపన్యసించారు. కాని ఆ తర్వాత పరిస్థితుల్లో పెద్దగా మార్పులు కనపడలేదు.

# మోడీకి ప్రత్యమ్నాయం ఏదీ!!



దేశ రాజకీయాల్లో ఇప్పుడు నిస్తేజం ఆవరించింది. బిజెపిని ఢీకొనేందుకు ఏర్పడ్డ ఇండియా కూటమి షెడ్డుకు చేరింది. కూటమిగా పనిచేసేందుకు అందులోని పార్టీలు ముందుకు రావడం లేదు. ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా పార్టీల వ్యవహారం సాగుతోంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కాంగ్రెస్ నిర్మానాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తుందన్న నమ్మకం కుదరడం లేదు. టిఎంసి,డిఎంకె పార్టీలు పార్లమెంటులో సొంత ఎజెండాతో పోతున్నాయి. వాటికి అవసరమైన మేరకు ఆందోళన చేస్తున్నాయి. డిఎంకె జాతీయ విద్యావిధానం, హిందీ వ్యతిరేకతపైనే రాజకీయాలు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అవతకవలు, ఓటరల జాబితాపై పోరాడుతోంది. మొత్తంగా అన్ని పార్టీల్లోనూ సొంత ఎజెండాలే తప్ప ప్రజల ఎజెండా కానరావడం లేదు. పార్లమెంటులో ప్రజల పక్షాన నిలిచామని చెప్పుకోవడానికి ఈ పార్టీలు పనిచేయలేక పోతున్నాయి. రెండోదఫా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. బడ్జెట్‌లో ప్రతిపాదించిన అంశాలపై నిలదీసే కార్యక్రమంకానరావడం లేదు. నాయకుడిగా రాహుల్ ఇంకా పరిణతి చెందలేదు. పార్టీ పెత్తనాన్ని అట్టిపెట్టుకోవడం మినహా దేశాన్ని నడిపించే సత్తా ఉందని నిరూపించుకోలేక పోతున్నారు. రాహుల్‌తో పోలిస్తే ప్రియాంక కొంత చురుకుగా ఉంటున్నారు. ఇకపోతే ఢిల్లీ ఎన్నికల ఫలితాల తరవాత ఆప్ ఓటమితో..ప్రత్యామ్నాయ రాజకీయాలకు గండిపడింది. ఆప్ అవినీతి కారణంగా ప్రజలు ఇతర పార్టీలను నమ్మే విధంగా లేరు. దీంతో బిజెపికి తీరుగులదేన్న విధంగా పరిస్థితి మారుతోంది. డబుల్ ఇంజన్ అంటూ మోడీ చేసిన ప్రచారం బాగా పనిచేసిందనే చెప్పాలి. అలాగే మోడీ కాంగ్రెస్ ముక్త భారత్ నినాదానికి మరింత బలం చేకూరింది. మోడీ నాయకత్వానికి తిరుగులేదని నిరూపితం అయ్యింది. బిజెపియే దేశానికి రక్ష అన్న వాదనకు కూడా బలం చేకూరింది. ఇదే సందర్భంలో ప్రత్యామ్నాయ రాజకీయాలు అంటూ బయలుదేరిన పార్టీలకు ఈ ఫలితాలు ఎదురుదెబ్బగానే భావించాలి. ప్రత్యమ్నాయ రాజకీయాలకు పెద్దగా అనుకూలం కాదని తేలింది. కాంగ్రెస్ కుటుంబ రాజకీయాలను ప్రజలు ఆమోదించడం లేదని వరుస పరిణామాలు రుజువు చేశాయి. అలాగే కాంగ్రెస్ నాయకత్వం మారాల్సిన అవసరాన్ని గుర్తించాలి. రాహుల్, ప్రియాంకలు కాంగ్రెస్ నావను గట్టెక్కించలేరని కూడా తేలిపోయింది. మోడీ ఛరిష్మా తగ్గలేదని కూడా ఢిల్లీ ఫలితాలు మరోమారు రుజువు చేస్తున్నాయి. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అంటూ మోడీ చేసిన ప్రచారం ప్రజలను ఆలోచింపచేసిందనే చెప్పాలి. ఇకపోతే సంప్రదాయ ఓటు అన్నదానికి అర్థం లేకుండా పోతోంది. ఓటర్లు కూడా ఎప్పటికప్పుడు మారుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ఫలానా పార్టీకే అంటిపెట్టుకుని ఓటర్లు ఉండడం లేదు. మోడీకి ప్రత్యామ్నాయ నేతగా ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆవిర్భవించినట్లు ప్రచారం జరిగినా..అవినీతి మరకలు అతడిని అధఃపాతాళానికి తొక్కేశాయి. ఢిల్లీలో రెండుసార్లు అధికారం నిలుపుకోవడంతో పాటు పంజాబ్‌లో అధికారం చేపట్టడంతో తనకు తిరులేదని భావించారు. ప్రధాని పదవిపై కన్నేసి అడ్డమైన గడ్డి తిన్నారు. మోడీకి తానే ప్రత్యామ్నాయం అనుకుని కేజ్రీవాల్ విర్రవీగారు. ఈ క్రమంలో నీచరాజకీయాలకు లోనయ్యారు. ఇక యూపిని తీసుకుంటే యోగి పాలనా దక్షతకు తోడు మోడీ డబుల్ ఇంజిన్ ప్రచారం బాగా పనిచేసింది. యూపిలో వరుసగా రెండోసారి అధికారం నిలుపుకోవడం కూడా బిజెపికి ఓ చరిత్రగా చూడాలి. యూపి ఫలితాలను విశ్లేషించుకుంటే ఎస్పీ బలం పుంజుకుంది. తొలిసారి వంద సీట్లను దాటింది. ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. బిఎస్పీతో పాటు కాంగ్రెస్ కూడా యూపిలో పూర్తిగా తుడిచిపెట్టుకుని పోయే పరిస్థితి ఏర్పడింది. అక్కడ రాహుల్,ప్రియాంకల ప్రచారం ప్రభావం ఏ మాత్రం కనిపించలేదు. ఇందిరతో ప్రియాంకను పోలుస్తూ ఇటీవల దేశంలో పెద్ద ఎత్తున ప్రచారం సాగినా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. బిజెపి పట్ల ప్రజలు ఇంకా విశ్వాసంతోనే ఉన్నారు. దీనికి ప్రధాన కారణం అవినీతి రహిత పాలన కూడా బాగా పనిచేసిందనే చెప్పాలి. దేశ ప్రయోజనాలను కూడా ప్రజలు ఆశిస్తున్నారు. ఆలాగే ప్రత్యామ్నాయ రాజకీయాలకు అడుగు పడుతుందా అన్నది కూడా ఇప్పుడు అనుమానంగా మారింది. కాంగ్రెస్ తాను గిరిగీసుకున్న చట్రం నుంచి బయటపడాలి. తనను తాను సంస్కరించుకోవాలి. ప్రజాపోరాటాలతో రాటుదేలాలి. కేవలం ఒక్కటంటే ఒక్క పాదయాత్ర చేసి ఇక అంతా అయ్యిందన్న ధీమాలో రాహుల్ ఉన్నారు. అలా అనుకుంటే పొరపాటు. ప్రజలు కాంగ్రెస్‌కే ఎందుకు ఓటేయాలన్న ఆలోచన కలిగించగలగాలి. గతంలో తెలంగాణ సిఎంగా ఉన్న సమయంలో కెసిఆర్ కూడా గుణాత్మక రాజకీయాలు అంటూ బయలు దేరారు. ఆయనకు మమతా బెనర్జీ, ఉద్ధవ్ థాక్రే, స్టాలిన్ లాంటి నేతలు మద్దతు పలికారు. పికె లాంటి వారు వ్యూహాలు పన్నారు. ఫలితాలు బిజెపికి వ్యతిరేకంగా వస్తాయిన అంతా ఆశించారు. కానీ ఇప్పుడు కెసిఆర్ ఫామ్ హౌజ్‌కే పరిమితం అయ్యారు. తెలంగాణలో అధికారం కోల్పోవడంతో ఆయన చురుకైన పాత్ర పోషించడం లేదు. మోడీని నిలువ రించేందుకు ప్రతిపక్షాలను ఐక్యం చేయాలన్న సంకల్పంలో ఇప్పుడు రాజకీయంగా శూన్యం ఏర్పడిందనే చెప్పాలి. ఎందుకంటే మోడీ వ్యూహాల ముందు అంతా దిగదుడుపే అని తేలిపోయింది. కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలను కుటుంబం నుంచి తప్పిస్తే తప్ప దానిని ముందుకు తీసుఉకుని వెళ్లడం సాధ్యం కాదు. ఆయా రాష్ట్రాల్లో బిజెపి అధికారం నిలబెట్టు కోవడమన్నది బిజెపికి కలసివచ్చే అంశగా చూడాలి. అలాగే మోడీ, అమిత్ షాల ఉమ్మడి నాయకత్వం పట్ల ప్రజల విశ్వాసం చెదరలేదని, వారికి తిరుగులేదని కూడా చెప్పుకో వచ్చు. ఇదే సందర్భంలో ప్రాంతీయ పార్టీలకు ప్రత్యమ్నాయం కూడా అంత సులభం కాదని కూడా గుర్తించాలి.

# ఏఐ వద్దని ఎవరన్నారు?




కృత్రిమ మేధపై రంగనాయకమ్మ రాసిన వ్యాసానికి ('కృత్రిమ మేధ: భ్రమలూ, వాస్తవాలు!' – ఫిబ్రవరి 20, –2025) స్పందిస్తూ మామిడి నారాయణ 'సిద్ధాంతం వేరు, సైన్స్ వేరు' (మార్చి 1, 2025) అంటూ వ్యాసం రాశారు. "మిగులు విలువ సిద్ధాంతానికి ప్రత్యామ్నాయం లేదు. రాదు కూడా" అన్న మామిడి నారాయణ ఆ అదనపు విలువ సిద్ధాంతానికి ప్రత్యామ్నాయం ఎందుకు లేదో సరిగ్గా తెలిస్తే, "సిద్ధాంతానికి ప్రత్యామ్నాయం రావచ్చు రాకపోవచ్చు, సైన్స్‌కు మాత్రం ప్రత్యామ్నాయం ఉండదు, కేవలం అప్‌గ్రెడేషన్ మాత్రమే ఉంటుంది" అనేవారు కాదు. మార్క్స్ ఆవిష్కరించిన అదనపు విలువ సిద్ధాంతం కూడా సామాజిక శాస్త్రాలలోని వివిధ సిద్ధాంతాల, వాదాల అప్‌గ్రెడేషనే. చారిత్రక గతితర్కంలో భాగంగా వచ్చినదే మార్క్సిజం. అది ఉన్నపళంగా ఆకాశంలోంచి ఊడిపడలేదు. అప్‌గ్రేడేషన్ అనేది కేవలం ప్రకృతి శాస్త్రాలకే కాక సామాజిక శాస్త్రాలకూ వర్తిస్తుంది. కాకపోతే మార్క్సిజం రాకతో సామాజిక శాస్త్రాల్లో అప్‌గ్రెడేషన్ ఆగిపోయింది. అంటే ఆ శాస్త్రం ఆర్థిక రంగంలో పరిపూర్ణమయింది. ఆ సమగ్రతకు, మార్క్స్ కనిపెట్టిన 'లో ప్రకృతి నియమాలు ఇమిడి ఉండడమే కారణం! ఈ ' ఆక్సిలరీ పదార్థాలు, ముడి పదార్థాలు, శ్రమ/ ఉత్పత్తి సాధనాలు అనే మూడు విభాగాలుగా ఉంటుంది. ఇందులోని ఉత్పత్తి సాధనాలే టెక్నాలజీ అంటే. ఇందులో –నాటి చేతి పనిముట్టు నుంచి నేటి ఏఐ వరకు ఇమిడి ఉంటాయి. ఇలా ప్రకృతి సూత్రాలకు అనుగుణంగా ఉన్నందువల్లే మార్క్సిజం సైన్స్ అయ్యింది.నారాయణ పేర్కొన్న ఆర్థికవేత్తలు జే.బీ. సీ, ఆర్థర్ సిసిల్ పిగూ. వీరి సిద్ధాంతాలలో శాస్త్రీయత ఎలాగూ ఉండదు కాబట్టి వాటిని వదిలేద్దాం. "(కార్మిక వర్గం) ఎక్కడా మార్క్స్ చెప్పినట్టు తిరుగుబాటు చేయలేదు" అంటూ నారాయణ పై ఇద్దరి విఫల సిద్ధాంతాలలోకి మార్క్స్ సిద్ధాంతాన్ని కూడా చేర్చారు! కార్మికులు ఇప్పటికీ తిరుగుబాట్లు చేస్తూనే ఉన్నారు వివిధ రూపాలలో. అయితే వ్యవస్థను మార్చుకునే విధంగా తిరుగుబాట్లు రావడం లేదు. రాజకీయంగా విజయాలు ఎలా సాధించాలో కూడా మార్క్స్ చెప్పాడు. ఎంగెల్స్, లెనిన్, మావోలు కూడా చెప్పారు. ప్రధానంగా చారిత్రక పరిస్థితులకు అనుగుణంగా పోరాటాలను మార్చుకోవాలన్నారు. ఇవన్నీ కమ్యూనిస్టు పార్టీలు చేయాల్సిన కర్తవ్యాలు. పార్టీల వైఫల్యాలే మార్క్స్ సిద్ధాంత వైఫల్యంగా చూడకూడదు. ఇక నారాయణకు బాగా నచ్చిన ఆర్థికవేత్త జె.ఎమ్. కీన్స్! ఎందుకంటే, వ్యవస్థ తీవ్రమైన ఆర్థిక మాంద్యంతో కొట్టుమిట్టాడుతున్నప్పుడు 'లోటు బడ్జెట్ విధానాన్ని' సూచించినందుకు! "ఒక సిద్ధాంతం విఫలమైనప్పుడు నష్ట నివారణకు ప్రత్యామ్నాయ సిద్ధాంతం కూడా వస్తుంది అనేది రుజువైంది" అంటున్నారు నారాయణ. ఆ రకంగా మార్క్స్ సిద్ధాంతం విఫలమై కీన్స్ సిద్ధాంతం వచ్చిందట! ఏ కమ్యూనిస్టు అయినా ఈ మాటలను అంగీకరిస్తాడా? అంటే ఇక వ్యవస్థను సమూలంగా మార్చే తిరుగుబాట్లు రావన్నమాట. ఇక ఈ సంస్కరణల సిద్ధాంతాలే మనకు దారీతెన్నూ!కృత్రిమ మేధవల్ల పెట్టుబడిదారులకు విపరీత లాభాలు వస్తాయనేది ఒక భ్రమ" అంటూనే, "కేవలం అది ఒక దశ మాత్రమే" అని విచిత్రంగా మాట్లాడుతున్నారు నారాయణ. అంటే లాభాలు వచ్చినా కొంతకాలమే వస్తాయి అని. మరి, ఆ తర్వాత? "మళ్లీ అప్పుడు అప్‌గ్రెడేషన్ ఉండనే ఉంటుంది" అట! ఒకవేళ సంక్షోభాలు వస్తే? కీన్స్ ఎలాగూ ఉన్నాడు! ఇలా అంతా పరిష్కారమైపోతున్నప్పుడు అదనపు విలువ సిద్ధాంత ప్రాధాన్యత ఏమిటి? ఏ సిద్ధాంతాన్ని ఆయన 'ప్రత్యామ్నాయంలేని సిద్ధాంతం'గా చెప్తున్నారో దాన్ని ఆచరణలో సాధ్యం చేయడం గురించి ఆయనకు అసలు ఆలోచనే లేదన్నమాట! ఆయన ప్రకారం అదనపు విలువ సిద్ధాంతం కేవలం ఆర్థిక శాస్త్రానికి మాత్రమే పరిమితం. సమాజ పురోగమనం అనేది సైన్స్‌కు సంబంధించింది! దీనికి దానికి ముడిపెట్టకూడదన్నమాట! సమాజం పట్ల ఇలాంటి అవగాహన ఉండబట్టే "సైన్స్ ఏ వర్గ ప్రయోజనాలకు ఉపయోగపడుతుందనే వాదన అర్థరహితం" అంటున్నారు. ఒక కొత్త సరుకు మార్కెట్‌లోకి వచ్చినప్పుడు వర్గ దృష్టితో అందులోని నిజానిజాల్ని చెప్పుకోకూడదా? దానిపట్ల ప్రచారం అవుతున్న విషయాలలో భ్రమలెంత, వాస్తవాలెంత అనేది చర్చించుకోకూడదా? "కృత్రిమ మేధ పనితీరు పట్ల అనుమానాలూ, భయాలూ అర్థరహితం" అనే నారాయణ దానివల్ల ఉద్యోగాలు పోయే కార్మికులకు, భయం కలగడం అర్థరహితమని భావిస్తున్నట్టా?

# మహిళలపై దాడులను అరికట్టాలి చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి.

**ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షబానా**

జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 12,(తరంగాలు):

ృ ఎండి షబానా విమర్శించారు . బుధవారం రోజున తమ్మడపల్లి జి గ్రామంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 44 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐద్వా జెండాను జిల్లా కార్యదర్శి ఎండి షబానా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం 1981 మార్చి 12న చెన్నై నగరంలో ఏర్పడిందన్నారు. సంగం ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించడంలో అగ్ర భాగాన నిలబడింది అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం అన్నారు. మహిళలని చైతన్యం చేయడంలో అనునిత్యం మహిళలకు అందుబాటులో ఉంటూ మహిళా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించి అనేక విజయాలను సాధించిన చరిత్ర అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం అన్నారు.

మహిళలపై జరుగుతున్న హింస, దాడులు ,అత్యాచారాలు ,హత్యలు పెరిగిపోతున్నాయని నేరస్తులకు కఠిన శిక్షలు వేయడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయడంలేదని లేదని గత నెల రోజుల క్రితం రఘునాథ్ పల్లి మండలంలో ఆరు సంవత్సరాల చిన్నారిపై హత్యాచారం జరగడం అంతర్జాతీయ



దినోత్సవం రోజున జగిత్యాల జిల్లాలో ఆశ వర్కర్ పై హత్యాచారం చేయడం సిగ్గుచేటు అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిందితులకు కొమ్ము కాస్తూ బాధితులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు .

మణిపూర్ లో మహిళలను వివస్త్రాలను చేసి రోడ్డుపై ఊరేగించారని సామూహిక అత్యాచారాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఇంత జరిగినా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించడం లేదని విమర్శించారు .బాలికలకు ఉచిత విద్యా ,ఉచిత వైద్యం అందించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగావ్యవహరి స్తున్నాయన్నారు .అంగన్వాడీ, ఆశా, ఉపాధి కూలీ తదితర శ్రామిక మహిళలకు శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదని విమర్శించారు.మహిళా సాధికారత సమానత్వం అందించాలని డిమాండ్ చేశారు.పురుషుడితో సమానంగా మహిళను ఎదిగేందుకు సమాజం, ప్రభుత్వాలు సహకరించాలని కోరారు .మహిళను తక్కువ చేసి చూసే వ్యవస్థను మార్చాల్సిన అవసరం ఉన్నదని అన్నారు .మహిళ ఒంటరిగా తన పని తాను చేసుకుని క్షేమంగా తిరిగి ఇంటికి చేరుకొలేని పరిస్థితులు ఇంకా నెలకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు రాపర్తి రజిత రాపర్తి నీలమ్మ చేనురు రాజమ్మ పసుపు నాటి లక్ష్మి పిట్టల నాగలక్ష్మి పల్లె లక్ష్మి కొంతం ఎలేంద్ర బక్క పిచ్చమ్మ చొప్పరి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రామస్వామి నాయక్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**-నిందితులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి**

**-లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజవత్ వాసు నాయక్ డిమాండ్**

నర్సంపేట మార్చి 12 తరంగాలు :

గిరిజన బిడ్డ గుగులోతు రామస్వామి నాయక్ పై మంగళవారం జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజవత్ వాసు నాయక్ తెలిపారు. బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వాసు నాయక్ మాట్లాడుతూ గిరిజన కుటుంబానికి చెందిన గుగులోతు రామస్వామి నాయక్ 2019లో మాదన్నపేట రోడ్డులోని సర్వేనెంబర్ 111/1/91 మరియు 111/1/2 లోని మూడు ఎకరాల 30 గుంటల భూమిని అనసూయ దేవి వద్ద కొనుగోలు చేయడం జరిగిందని ఈ భూమి ప్రోహిబిటెడ్ జాబితాలో ఉండడంతో రిజిస్ట్రేషన్ కాలేదని ఇట్టి భూమిపై కన్ను వేసిన నర్సంపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు అధికార అహంకారంతో పోలీసులను అడ్డుపెట్టుకొని గిరిజనుడైన గుగులోతు రామస్వామి నాయక్ ను భయభ్రాంతులకు గురిచేసి పోలీసుల ద్వారా బెదిరించి భూమిని వదులుకోవాలని లేకపోతే నీపై చట్టపరమైన చర్యలు ఉంటాయని రామస్వామిని హెచ్చరించారని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తున్నదని ఇంతలోనే కాంగ్రెస్ నాయకులు రెచ్చిపోయి గిరిజనుల భూమిపై కన్ను వేసి అన్యాయంగా అక్రమంగా బలవంతంగా గుంజుకుని కబ్జా చేశారని కబ్జా చేయడమే కాకుండా వారిపై అనేక రకాల సెక్షన్లలో వచ్చే విధంగా కేసులు పెట్టి జైలుకు పంపించే



కార్యక్రమం చేస్తున్నారని ఈ విషయంపై సదరు రామస్వామి నాయక్ హైకోర్టును సంప్రదించడం జరిగిందని హైకోర్టు మధ్యంతర ఉత్తరం ఉత్తర్వులను జారీ చేసింది అన్నారు. కానీ నర్సంపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కోర్టు ఉత్తర్వులను కూడా తుంగలో తొక్కుతూ రాజ్యమేలుతున్నారని మంగళవారం మాదన్నపేట రోడ్డులోని రామస్వామి నాయక్ కు ఉండబడిన భూమిపై కొంతమంది కలిసి ఒక ముఠాగా ఏర్పడి భూమిలో అక్రమ నిర్మాణాలు చేస్తుంటే నా భూమిలో మీరు ఎట్లా అక్రమ నిర్మాణాలు చేపడుతారు అని రామస్వామి ప్రశ్నించినందుకు మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి అనుచరులు గిరిజన కుటుంబం పై రాళ్ల వర్షం కురిపించారని భయభ్రాంతులకు గురిచేసినట్లు తెలిపారు. ఈ దాడిలో అనేకమంది గిరిజన బిడ్డలు గాయపడ్డారని హాస్పిటల్ పాలయ్యారని అంటే ఈ కాంగ్రెస్ ప్రజా పాలనలో గిరిజనులకు ఉండవలసిన భూమిలో అక్రమణ దారుడు చొరబడి ఏ రకంగా నువ్వు గుంజుకుంటావ్ అంటూ ప్రశ్నించినందుకు దాడులు చేయడమే ప్రజా పాలననా అని ప్రశ్నించారు. రామస్వామి నాయక్ మరియు వారి కుటుంబ సభ్యులపై రాళ్లతో దాడికి పాల్పడిన వారందరినీ గుర్తించి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మరియు హత్యాయత్నం కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక పోలీసులు తక్షణమే ఈ సమస్యపై స్పందించి దాడికి పాల్పడినటువంటి వారిని గుర్తించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీ కొడంగల్ లో లగచర్లలో గిరిజనుల భూములు లాక్కుంటే ఏ విధంగా తిరగబడ్డారో మీకు తెలుసు నర్సంపేటలో కూడా మరో లగచెర్ల ఘటన జరగకుండా చూడాలని కోరారు. గిరిజనులు అంటే మీకు అంత చులకనా అని ప్రశ్నించారు. గిరిజనుల ఓటు బ్యాంకు తోనే కాంగ్రెస్ పార్టీ ఈరోజు అధికారంలో ఉన్నారనే ఆ విషయాన్ని మర్చిపోవద్దని అన్నారు. నర్సంపేటలో గిరిజన కుటుంబానికి చెందిన భూమిపై జిల్లా కలెక్టర్ తో సమగ్ర విచారణ జరిపించి గిరిజనుడి భూమి గిరిజనునికి దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. డబ్బులు పెట్టి కొనుక్కున్నటువంటి భూమిని బలవంతంగా కాగితాలు తారుమారు చేసి భయభ్రాంతులకు గురిచేసి గుంజుకుని అందులో ఏకంగా వెంచర్ గా మార్చి ప్లాట్లు వేసి గృహ నిర్మాణాలు చేస్తున్నారని దీనిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చెందినటువంటి నాయకులు ఎవరైనా కావచ్చు అదే భూమి కావాలని ఏమున్నది డబ్బులు పెట్టి వేరే దగ్గర కొనుక్కోండి గిరిజనుల భూమి కావాలి అంటే కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవర్తిస్తున్న తీరు మంచిది కాదని ఇది పార్టీకి ప్రభుత్వానికి ప్రజా పాలనకు చెంపపెట్టు లాంటిదని భావించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భాదావత్ సోము నాయక్ మాజీ ఎంపీటీసీ భూక్య రెడ్డి నాయక్ భూక్య సుధాకర్ బాదావత్ రమేష్ బాలునాయక్ పోల్ సింగ్ భాను వీరునాయక్ భూక్య మోహన్ రాము నాయక్ వెంకన్ననాయక్ హేమ్లు భీమ్లా సోమ్లా దేవేందర్ నాయక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు తన వ్యవసాయ బావిలో పడి యువరైతు మృతి..

చెన్నారావుపేట మార్చి 12 (తరంగాలు)



చెన్నారావుపేట మండలంలోని జల్లి గ్రామ యువరైతు తొగరు విజయపాల్ రెడ్డి ప్రమాదవశాత్తు తన వ్యవసాయ బావిలో పడి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. రోజువారీగా తన వ్యవసాయ క్షేత్రానికి మొక్కజొన్న వరి పంటలకు నీరు అందించడానికి తాను ప్రతి రోజు ఉదయం తన ఇంటి దగ్గర నుండి వాకింగ్ చేసుకుంటూ తన వ్యవసాయ బావుల దగ్గరికి వెళ్లి మోటర్లు ఆన్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి తనకు కాళ్లకు షూ ఉండటంతో పిచ్చి మొక్కలు తట్టి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందినట్లు తోటి వ్యవసాయ రైతులు స్థానికులు తెలిపారు ఘటన స్థలానికి చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి.సిబ్బందితో వచ్చి పూర్తి వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి



చెన్నారావుపేట మార్చి 12 (తరంగాలు)

బాధిత కుటుంబాన్ని మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు.. బాపునగర్ కి చెందిన బాధవత్ మేగ్యనాయక్ తల్లి గారైనా బాధవత్ లచ్చమ్మ అనారోగ్యంతో బాధపడుతు మరణించిన విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి వారితో పాటు మండల నాయకులు మృతుని పార్ధీవ దేహానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో మొగిలి వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, మంద యాకయ్య గౌడ్, బండి హరీష్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేందర్, మాజీ సర్పంచ్ రామచంద్రు నాయక్, జల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు బాలు,భూక్యా భాస్కర్, భద్రు, దేవేందర్, సూర్య మరియు తదితరులు పాల్గొన్నారు..

# మానవత్వం చాటుకున్న ప్రధానోపాధ్యాయులు దామెర శారోన్



జఫర్గడ్ ప్రతినిధి మార్చ్ 12(తరంగాలు):

మండలంలోని తిమ్మంపేట గ్రామ జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు దామెర శారోన్ మానవత్వం చాటుకున్నారు. ఇటీవల లక్ష్మి నాయక్ తండాలో చిట్టీబాబు అనే వ్యక్తి ఆక్సిడెంట్ వల్ల మరణించటం జరిగింది. చిట్టీ బాబు కు ఒక కుమార్తె,కుమారుడు ఉన్నారు. చిట్టీ బాబు కుమారుడు జడ్ పి హెచ్ యస్ తిమ్మంపేట పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు విషయం తెలుసుకున్న ప్రధానోపాధ్యాయులు చలించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి 25కేజీ ల రైస్ బ్యాగును ఆ కుటుంబానికి అంధియడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంకెశ్వరపు హరిప్రసాద్, జహీరుద్దీన్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

నర్సంపేట మార్చి 12 తరంగాలు:

తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ గద్దెనెక్కిందని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి విమర్శించారు. బుధవారం నల్లబెల్లి మండలం ముచింపుల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ మరియు బి.ఆర్.ఎస్ పార్టీలకు చెందిన నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ వార్డు మెంబర్ దొమ్మటి శ్రీను యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తిని



మల్లికార్జున్ బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కక్కెర్ల సమ్మయ్య బత్తిని కుమారస్వామి దొమ్మటి బచ్చ లింగయ్య లు బిజెపిలో చేరారు వీరికి రాణా కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు నాయకులు ప్రజలకు వివరించాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి సీనియర్ నాయకులు వల్లే పర్వతాలు పెరుమాండ్ల కోటి ధర్మారం క్రాంతి కుమార్ బొట్ల ప్రతాప్ పులి రజనీకాంత్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఒంటరి మహిళపై లైంగిక దాడికి యత్నం

**ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డ సదరు మహిళ**

**నర్సంపేట మార్చి 12 తరంగాలు:** ఒంటరిగా ఉన్న మహిళపై ఓ వ్యక్తి లైంగిక దాడికి ప్రయత్నించాడని ఆరోపిస్తూ ఓ మహిళ ఆత్మహత్యయత్నం చేసిన సంఘటన చెన్నారావుపేట మండలంలోని పాత ముగ్దమ్ పురం గ్రామంలో చోటు చేసుకుంది స్థానికుల సమాచారం మేరకు చెన్నారావుపేట మండలంలోని పాత ముగ్దమ్ పురం గ్రామానికి చెందిన ఓ మహిళ ఏడాది క్రితం తన భర్త చనిపోగా ఒంటరిగా ఉంటోంది స్థానికంగా పాస్టర్ గా పనిచేసే ఓ వ్యక్తి బుధవారం ఉదయం సదరు మహిళపై లైంగిక దాడికి ప్రయత్నించినట్లు తెలిసింది. తీవ్ర అవమానానికి గురైన మహిళ నిద్ర మాత్రలు వేసుకొని ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించగా విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు, బంధువులు ఆ మహిళను నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు బంధువులు తెలిపారు. స్థానిక ఎస్సై రాజేష్ ను వివరణ కోరగా లైంగిక దాడి ఘటనపై ఫిర్యాదు అందినట్లు తెలిపారు.

# శుభకార్యాలకు హాజరైన పెద్ది





**నర్సంపేట మార్చి12తరంగాలు:** నర్సంపేట నియోజకవర్గం లో బుధవారం జరిగిన పలు వివాహ మరియు ఇతర శుభకార్యాలకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. నర్సంపేట పట్టణంలోని సిటిజన్స్ క్లబ్ లో జరిగిన మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ కి చెందిన అశ్విని రాకేష్ మరియు గీతిక గణేష్ ల వివాహ వేడుకలో పెద్ది పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ నాయకులు పోగుల లావణ్య పైడి యాదవ్ దంపతుల పుత్రిక శ్రీజ నూతన వస్త్రాలంకరణ వేడుకకు పెద్ది హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు క్లస్టర్ బాధ్యులు నాయకులు పాల్గొన్నారు.

# దశదిన కర్మ లో పాల్గొన్న రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట మార్చి 12 తరంగాలు:** మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరామ్ సతీమణి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ తల్లి విజయ దశదినకర్మ బుధవారం నిర్వహించగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై విజయ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాణా ప్రతాప్ వెంట నర్సంపేట బిజెపి పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షుడు తడక వినయ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అనూష అశోక్ చెన్నారావుపేట మండలం అధ్యక్షుడు శేఖర్ బిజెపి సీనియర్ నాయకులు యాక సాయిలు జిల్లా యువ మోర్చా నాయకులు అచ్చ దయాకర్ మనీష్ గౌడ్ పల్లకొండ శ్రీను ఎర్ర రాజు బానోతు రాజేందర్ సామల ప్రవీణ్ కుమార్ వేల్పుల విక్రం హేమంత్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్1 ఫలితాల్లో 505 మార్కులు సాధించిన బి. మాధవ్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



**జఫర్గడ్ ప్రతినిధి మార్చ్ 12( తరంగాలు ):** గ్రూప్ 1పరీక్ష తుది ఫలితాలలో 505 మార్కులు సాధించి గ్రూప్ 1కు మొదటి ప్రయత్నంలోనే కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ బి. మాధవ్ గౌడ్ ఎంపిక కావడం ఎంతో సంతోషించదగిన విషయమని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య అన్నారు. అలాగే శుభాకాంక్షలు తెలిపారు. వారి తల్లిదండ్రులు అభినందనీయులు అని కొనియాడారు. ఇంతకుముందు జఫర్గడ్ పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించారని ఈ సందర్భంగా వారు తెలిపారు.వారితో పాటుగా కాంగ్రెస్ యువజన నాయకులు మామిడాల మధు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నేతల భూ కబ్జాలకు పోలీస్ అధికారుల సహకారం

**-తప్పుడు కేసులు పెడితే భయపడేది లేదు**

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నర్సంపేట మార్చి 12 తరంగాలు:** నర్సంపేట నియోజకవర్గం లో కాంగ్రెస్ నేతలు చేస్తున్న భూ కబ్జాలు, అరాచకాలకు పోలీస్ అధికారులు వంత పాడుతున్నారని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలో సామాన్యుడికి న్యాయం అందని ద్రాక్షగా మిగిలిపోయిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై పోలీసులు తప్పుడు కేసులు పెడుతూ భయపడుతున్నారని దీనిపై కలెక్టర్ సిపి డిసిపి సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు కబ్జాలకు రెవెన్యూ మున్సిపల్ పోలీస్ అధికారులు సహాయం చేయడంతోనే మంగళవారం రోజున జరిగిన రెండు ఘటనలకు వారే పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. ఆ కబ్జాల భూమిలో రెవెన్యూ మున్సిపల్ మరియు పోలీస్ అధికారులు వాటాదారులే అని పెద్ది ఆరోపించారు. కోర్టు తీర్పును కూడా పరిగణలోకి తీసుకోకపోవడం అది వారి పనితీరుకు నిదర్శనం అని మార్చి 13 వరకు స్టేటస్ కో ఉన్నా కూడా ఎందుకు పట్టించుకోలేదని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రభుత్వ భూమిలో నివసిస్తున్న వారిని క్రమబద్ధీకరించాలి అని అసెంబ్లీలో మాట్లాడానని గుర్తు చేశారు. చాలా కాలం నుండి నర్సంపేటలో నివాసం ఉంటున్న పేద ప్రజల భూములపైన లోపాలను ఎత్తిచూపి భూ కబ్జాలకు కాంగ్రెస్ నాయకులు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మాధవరెడ్డి ప్రజల పక్షాన నిలబడి వాటాదారులు అయినా ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకునే ప్రయత్నాలు చేయాలని కోరారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు ఆ విషయాన్ని మరిచిపోయి కాంగ్రెస్ నాయకులు రెవెన్యూ మున్సిపాలిటీ మరియు పోలీసు అధికారులు నాలుగు వాటాలు వేసుకొని అక్రమ దందాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు తప్పుడు కేసులు పెడుతూ కాలం గడుపుతున్నారని తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అభివృద్ధిపై దృష్టి పెడితే సలహాలు సూచనలు చేస్తున్నామని ఈ విషయాన్ని ప్రజలు కూడా ఆలోచించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న భూ ధందాలో రెవెన్యూ మున్సిపాలిటీ మరియు పోలీసు అధికారులు సిండికేట్ గా మారారని పెద్ది ఆరోపించారు. గిరిజన బిడ్డలను ఇబ్బందులు బాధలకు గురి చేస్తున్న పోలీసు అధికారులు జాగ్రత్తగా ఉండాలని భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. సర్వేనెంబర్ 111 మరియు 702 అసైన్డ్ భూములు నర్సంపేట పట్టణంలో 60 శాతానికి పైగా ఉన్నాయని ఒక్క 702 సర్వే నెంబర్ లోనే 15 మెయిన్ రోడ్లు ఉన్నాయని వీటన్నింటికీ అడ్డంగా భారీకేడ్లు పెడతారా అని పోలీసులను ప్రశ్నించారు. నర్సంపేట పట్టణంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులే భూ దందాలు చేస్తుంటే ప్రజలు ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. అక్రమ భూ దందాలో పోలీసులకు మున్సిపల్ అధికారులకు మరియు రెవెన్యూ అధికారులకు వాటాలు ఉన్నాయని ఆరోపించారు. రాజకీయ కక్షలకు చాలా మార్గాలు ఉన్నాయని మంచి పనులు చేసి ప్రజల మనసు దోచుకోవాలి కానీ అక్రమ కేసులు పెడితే భయపడేది లేదని అంతకు రెట్టింపు భవిష్యత్తులో అనుభవించక తప్పదని హెచ్చరించారు. బి ఆర్ ఎస్ సొసైటీ చైర్మన్లు వారికి నచ్చలేదని వారిని బ్లాక్ మెయిల్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని ఎక్కడి అభివృద్ధి అక్కడే ఆగిపోయిందని కబ్జాల మీద అరాచకాల మీద ఉన్న శ్రద్ధ ప్రజల మీద ప్రజా సమస్యల మీద అభివృద్ధి మీద ఎమ్మెల్యేకు లేకపోవడం శోచనీయమన్నారు. నర్సంపేట పట్టణంలో కబ్జాలు శృతి మించాయని రౌడీల సంస్కృతి మళ్లీ కాంగ్రెస్ నాయకులు తీసుకువచ్చారని అన్నారు. అధికారులు జాగ్రత్తగా ఉండాలని అనుభవంతోనే సూచనలు చేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం లా అండర్ ప్రాబ్లం వచ్చిందని దమ్మున్న వాడు కొట్టుకోవాలని పోలీసు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చూస్తుండిపోయారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధిపై ప్రజా సమస్యలను పరిష్కరించడం పై దృష్టిపెట్టాలని పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓడీసీ ఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి, ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి, బీ ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు, ఖానాపురం మాజీ ఎంపీపీ ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్స్, క్లస్టర్ బాధ్యులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్య పథకంపై త్వరలో సమావేశం

**-టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర్ హామీ.**



**కూకట్పల్లి ,మార్చి12తరంగాలు:** రాష్ట్రంలో జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పథకాన్ని పగడ్బందీగా అమలు చేసేందుకు గాను త్వరలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహిస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి.దామోదర్ రాజ నరసింహ హామీ ఇచ్చారు.తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం అసెంబ్లీలోని ఛాంబర్ లో మంత్రి దామోదర్ రాజ నర్సింహాను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చించింది. అంతేకాకుండా వినతి పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా రాష్ట్రంలో జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుకాక పోవడంతో జర్నలిస్టులు అనుభవిస్తున్న కష్టాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అసలే ఆర్థిక కష్టాలతో జీవితాలు కొనసాగిస్తున్న జర్నలిస్టులకు, వైద్య ఖర్చులు మరింత భారంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి జర్నలిస్టులు వైద్యం పొందే పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. దీనిపై స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్లూరి రాములు, రాష్ట్ర కార్యదర్శి వరకాల యాదగిరి, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు రజనీకాంత్ తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి.

**-సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ.**

**-యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్.**

**-కొనిజర్ల మండల కార్యదర్శి చెరుకుపల్లి కుటుంబరావు.**



**కొణిజర్ల ,మార్చి12తరంగాలు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి అని, కామ్రేడ్ అన్నారపు లాలయ్య 25వ వర్ధంతి సభ నేడు తనికెళ్ళ గ్రామంలో జరిగింది. వేముల సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీనియర్ నాయకులు చింత నిప్పు సూరయ్య పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ మండల కార్యదర్శి చెరుకుపల్లి కుటుంబరావు మాట్లాడుతూ నేడు ప్రజలు ఎదుర్కొన్నటువంటి ప్రజా సమస్యలపై రానున్న రోజుల్లో సిపిఎం పార్టీ ప్రజా ఉద్యమాలను నిర్మించబోతుంది . ప్రభుత్వం ఇస్తానన్న ఆరు గ్యారెంటీ అమలు విషయంలో ఆల సత్యాన్ని ప్రదర్శిస్తుంది. క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యం చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, ప్రతి గ్రామంలో కూడా గ్రామపంచాయతీ కార్యాలయాలు వద్ద ప్రజలను సమీకరించి ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలో అమలు చేసేదాకా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి కార్యక్రమాలు నిర్వహించాలని, కార్యక్రమాలు జయప్రదం కోరుతూ గ్రామ శాఖ విస్తృతంగా ప్రజల వద్దకు వెళ్లి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్ల నారాయణ, యాస ప్రభాకర్ రావు, యాస తిలక్, పాపిట్ల ప్రసాదు, యాస వెంకటేశ్వర్లు, లాలయ్య కుమారులు ఐలు నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలి

**-పెంటమ్ అజయ్ ఏబీవీపీ నగర కార్యదర్శి**



దుబ్బాక మార్చి 12 తరంగాలు: ఈరోజు దుబ్బాక మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏబీవీపీ నగర కార్యదర్శి పెంటమ్ అజయ్ కుమార్ మాట్లాడుతూ సకల జనులు పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో మొదటి 10 ఏళ్లలో కేసీఆర్ ప్రభుత్వం మీద వ్యవస్థను పూర్తిగా చిన్న బిన్నం చేశారన్నారు నిధులు కేటాయించకుండా విద్యావ్యవస్థను గత ప్రభుత్వం అదో పాతాళానికి తొక్కితే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే దారిలో వెళ్ళనున్న అన్నారు, రేవంత్ రెడ్డి మాటలు నమ్మి విద్యార్థులు నిరుద్యోగులు బి.ఆర్.ఎస్ ప్రభుత్వాన్ని గద్దించి కోటి ఆశలతో నూతన రేవంత్ రెడ్డి సర్కార్ ను ఏర్పాటు చేసుకున్నారు కానీ తీరా అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న స్వయంగా విద్యాశాఖను తన వద్దే ఉంచుకొని కూడా విద్యారంగాన్ని నిర్వర్యం చేస్తున్నాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ సకాలంలో విడుదల చేయక పోవడంతో పేద బడుగు బలహీన విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారన్నారు. ఈ రాష్ట్రంలో గత ప్రభుత్వం దాదాపు 7500 కోట్ల బకాయిలు విడుదల చేయక అనేకమంది విద్యార్థులు హారిగోశ పడ్డారన్నారు. 10 సంవత్సరాల పాలన అనంతరం విద్యార్థులు నిరుద్యోగులు ఏకమై గత బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెనెక్కిస్తే హామీలతో విద్యార్థులను మభ్యపెట్టి నేడు విద్యార్థులకు చుక్కలు చూపిస్తున్నారు అన్నారు. బడ్జెట్లో విద్యా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడమే కాకుండా విద్య రంగానికి కేవలం 6% నుండి 7% వరకు నిధులు కేటాయించడంలోనే విద్యారంగం మీద రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అరకోర నిధులను విద్యారంగానికి కేటాయించి ఉద్దేశ పూర్వకంగా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకాలను నిర్వీర్యం చేస్తున్న వైఖరిని మార్చుకొని ఈ అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా అడుగులు వేయాలన్నారు. లేనియెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూంపల్లి మండల కన్వీనర్ జస్వంత్, నగర సంయుక్త కార్యదర్శి వివేక్, రాజు, మైపాల్, నవీన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్, ధరణి ప్రక్రియ సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టలి కలెక్టర్ రాహుల్ రాజ్..



మార్చి 12 తరంగాలు: మెదక్ కౌడిపల్లి మండలం తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం సందర్శించారు. కార్యాలయాన్ని మొత్తం కలియ తిరుగుతూ సిబ్బందితో మాట్లాడారు. భద్రపరిచిన రికార్డులు, వీడియో కాన్ఫరెన్స్, రిజిస్ట్రేషన్ గదులను పరిశీలించారు. రికార్డులను జాగ్రత్తగా భద్రపరచాలని , ధరణి పనితీరును పరిశీలించారు. సర్వర్ ఎలా పనిచేస్తుందని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ధరణి పెండెన్సీ త్వరితగతిన పూర్తి చేయాలని కార్యాలయం ఆవరణలో మంచి వాతావరణం కనిపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ రిజిస్ట్రేషన్లు, ఇతర అవసరాల కోసం వచ్చే ప్రజలు కూర్చునేందుకు కుర్చీలు ఏర్పాటు చేయాలని అధికారులకు చెప్పారు.వీడియో కాన్ఫరెన్స్ గదిలో సీసీ కెమెరా పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. సాంకేతిక సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే జిల్లా కార్యాలయ సిబ్బందితో మాట్లాడి సరి చేసుకోవాలని చెప్పారు.

## అప్పుల బాధతో కవులు రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన సిద్దిపేట జిల్లాలో చోటుచేసుకుంది




దుబ్బాక మార్చి 12 తరంగాలు: సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం మన్తూర్ గ్రామానికి చెందిన ఈరమైన మల్లయ్య( 45) వయస్సు అనే రైతు వరి పంట కలువులకు తీసుకుని సాగు చేస్తే చేతికి వచ్చే సమయానికి వరి పంట ఎండిపోవడంతో గత ఎనిమిది నెలల క్రితం కూతురు పెళ్లి చేయడంతో అప్పులు ఎక్కువగా అవ్వడంతో మనస్థాపానికి చెందిన రైతు తన వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరివేసుకొని తనువు చాలించాడు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ అప్పుల బాధతో మృతి చెందిన రైతు మల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని అసలే వారిది నిరుపేద కుటుంబం అని గ్రామ ప్రజాప్రతినిధులు అన్నారు.

# రైతులు ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసి పంటలకు నీటిని అందిస్తున్నారు






**-ఆరుగాలం కష్టపడి వరి పంట సాగు చేస్తే నీరందక పూర్తిగా ఎండు ముఖం పట్టడంతో ఏం చేయాలో తెలియని పరిస్థితిల్లో రైతులు ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసి పంట పొలాలకు పారిస్తున్నారు**

దుబ్బాక మార్చి 12 తరంగాలు: సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం చేర్వాపూర్ గ్రామానికి చెందిన రైతులు తాను వేసిన వరి పంట ఎదుగుతున్న సమయంలోనే పంటకు నీరందక ఎండిపోవడంతో ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసి పంట పొలాలకు నీరు అందిస్తున్నారు . ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎన్ని బోర్లు వేసిన మండే ఎండలకు భూగర్భ జలాలు పూర్తిగా ఎండిపోవడంతో పొలాలన్నీ పశువులకు మేతగా మారుతున్నాయి అన్నారు అంతేకాకుండా ప్రభుత్వం లో మల్లన్న సాగర్ ద్వారా నీటిని కాలువల ద్వారా విడుదల చేసే వారిని అన్నారు. ఇప్పుడు ఆ ప్రభుత్వం నీటిని విడుదల చేయడం లేదన్నారు. అప్పుడు కెసిఆర్ హయాంలో కరెంటు ఎప్పుడు పోలేదని అన్నారు. ఈ ప్రభుత్వంలో సరిపడే కరెంటు ఇవ్వడం లేదన్నారు. వృద్ధులకు పింఛన్లు ఇస్తానన్న ఈ ప్రభుత్వం ఇంతవరకు 4000 రూపాయలు పింఛన్ ఏ రోజు వరకు కూడా అమలు చేయలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకొని కరెంటు సరిగ్గా ఇవ్వాలని అన్నారు రైతు సోదరులు లబోదిబోమని మొత్తుకుంటున్నారు మా పంట పొలాలు ఎండిపోవడంతో మాకు చావే దిక్కు అని వాపోతున్నారు.

# షబ్బీర్ అలీకి తగిన ప్రాధాన్యం కల్పించాలి

**జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్**



పేట్,మార్చి 12 తరంగాలు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, సీనియర్ నేత షబ్బీర్ అలీకి కాంగ్రెస్ ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలో ప్రజల ఆశీస్సులతో గెలిచి మంత్రి పదవులు చేపట్టి ప్రతీ కార్యకర్తకు, ప్రజలకు అండగా ఎనలేని సేవలు ,నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం పరంగా అహర్నిశలు కృషి చేసిన ఘనత షబ్బీర్ అలీకే దక్కిందన్నారు పదవిలో లేకున్నా ఎల్లప్పుడు ప్రజా సంక్షేమమే కోరుకోవడంతో పాటు నియోజకవర్గంలో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని ఆలయాలకు, పేద ప్రజలకు సొంత నిధులతో తన వంతు సహకారం అందిస్తూ అండగా నిలుస్తున్నారని అన్నారు ఆయన కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని గత 44 ఏళ్లుగా కొనసాగడమే కాకుండా పార్టీ అధికారంలో లేనప్పుడు సైతం కార్యకర్తల్లో, నాయకుల్లో మనోధైర్యం నింపుతూ ఇప్పటికీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి వీర విధేయులుగా బలమైన క్యాడర్ తో తిరుగులేని నాయకుడిగా ఉన్న అపర భగీరధుడన్నారు ప్రస్తుత ఎమ్మెల్సీ స్థానాల్లో ఆయనకు అవకాశం ఇస్తారని నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు ఆశించారని ఎమ్మెల్సీ రాకపోవడంతో నియోజకవర్గ ప్రజల ఆశలు ఆవిరయ్యాయన్నారు ప్రజానాయకుడైన షబ్బీర్ అలీకి మైనార్టీ కోటాలో ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించి మంత్రివర్గంలో సముచిత స్థానం ఇచ్చి ఆయన సేవలు ప్రభుత్వంలో వినియోగించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు కాంగ్రెస్ కార్యకర్తగా విన్నవిస్తు నియోజకవర్గ ప్రజల పక్షాన అభ్యర్థిస్తున్నామన్నారు.

## నాంపల్లిలో ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు



నాంపల్లి ,మార్చి 12 తరంగాలు: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూపు1,గ్రూపు2,గ్రూపు3 లతో పాటు అన్ని రకాల ఉద్యోగా పరీక్ష ఫలితాలను నిలుపుదల చేయాలి... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బుషిపాక నరేష్ మాదిగ అన్నారు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టం వచ్చేంత వరకు ఎలాంటి పరీక్ష ఫలితాలను విడుదల చేయద్దని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా నాంపల్లి మండలంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు బుషిపాక ఏడుకొండలు మాదిగ ప్రారంభించారు.అనంతరం దీక్షను ఉద్దేశించి మాట్లాడుతూ గత సంవత్సరం ఆగస్టు 01న సుప్రీంకోర్టు వర్గీకరణ రాష్టాలు చేసుకునే అవకాశం ఉందని చెంపిన వెంటనే నిండు అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి వర్గీకరణ అమలు చేయకుండా మాదిగలను మోసం చేస్తున్నాడు అన్నారు.ఈకార్యక్రమంలో ఎం ఎస్ పి మండల ఉపాధ్యక్షులు బుసిపాక శివ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఆక శివ, కార్యదర్శి కొండ్రపల్లి మహేష్, దళిత నాయకులు యాదయ్య,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 ఫలితాల్లో సత్తా చాటిన మండల అభ్యర్థిని

పాపన్నపేట,మార్చి 12 తరంగాలు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్-2 ఫలితాల్లో సత్తా చాటిన మండల అభ్యర్థిని పాపన్నపేట మండల పరిధిలోని అబ్లా పూర్ గ్రామానికి చెందిన భాయికాడి సుస్మిత గ్రూప్ 2 లో తన సత్తా చాటింది. అమ్మాయిల విభాగం లో రాష్ట్ర స్థాయి లో 406 మార్కులు సాధించి రెండవ స్థానాన్ని సంపాదించింది. ఆమె ప్రస్తుతం కొల్చారం గురుకుల పాఠశాల లో గణిత ఉపాధ్యాయురాలు గా పనిచేస్తుంది.గ్రూప్ 1 లో కూడా 401 మార్కులు సంపాదించింది. ఆమె భర్త శ్రీనివాస్ గౌడ్ మండల పరిధిలోని జయపురం లో ఉపాధ్యాయులు గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త ప్రోత్సాహం తోనే ఈ విజయం సాధించగలిగానని అన్నది.గ్రూప్ 1, 2 లో ఎంపిక కావడం పట్ల మండల విద్యా వంతులు ,ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

# మహిళల అణచివేతపై బలమైన ఉద్యమం

**-సమాన హక్కులంటున్న సమస్యలు వేధిస్తున్నాయి-ఐద్వా**



కారేపల్లి ,మార్చి 12 తరంగాలు: దేశంలో అనేక రూపాలలో మహిళల అణచివేత సాగుతుందని దానికి వ్యతిరేకంగా బలమైన ఐక్య ఉద్యమం అవసరమని ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శులు సూరబాక ధనమ్మ, కే .ఉమావతి లు అన్నారు. కారేపల్లి మండలం గాంధీనగర్, మాణిక్యారం, పాటిమీదిగుంపు లో బుధవారం ఐద్వా అవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐద్వా పతాకాలను ఈసం లక్ష్మి, ఉమావతి, ధనమ్మ లు ఎగరవేశారు. ఈసందర్భంగా జరిగిన సభలో ఐద్వా నేత లు మాట్లాడుతూ మహిళలపై పెరుగుతు హింసోన్మాధం పెరిగిందని, మహిళా చట్టాలు, సమాన హక్కులు ఉన్నా సమస్యలు వేధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు మహిళల ఓట్ల కోసం ఆకర్షనీయమైన హామీలు గుప్పించటం తర్వాత విస్మరించటం పరిపాటిగా మారిందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో మహిళలపై ల్యెంగిక దాడులు హెచ్చుమిరాయన్నారు. రాష్ట్రంలో పేద మహిళలు రూ.2500 అమలుకు నోచుకోలేదని, బస్లను గ్రామీణ ప్రాంతాల్లో తిప్పకుండా, బస్ల సంఖ్య పెంచకుండా మహిళలకు ఉచిత బస్ సార్ధకత లేదన్నారు. మహిళ సమస్యలపై ప్రజాసంఘాలతో కలిసి ఉద్యమాలు నిర్మించున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు కె.నీలిమ, సూరమ్మ, రామతార, అంబిక, నాగమణి, నిర్మల,

## గురూజీ డాక్టర్ శ్రీనివాస్ రావు జన్మదినోత్సవం సందర్భంగా రక్తదాన కార్యక్రమం

**-శ్రీ పరివార్ నర్సంపేట ఇంచార్జ్ సదానందం బాపూజీ**



**నర్సంపేట/ మార్చి 12 తరంగాలు:**
నర్సంపేటలో శ్రీ పరివార్ ఆధ్వర్యంలో పరమ పూజ్య శ్రీ డాక్టర్ ఎం శ్రీనివాసరావు గురూజీ జన్మదినోత్సవం సందర్భంగా టీచర్స్, వాలంటీర్స్ మరియు సాధకులు బ్లడ్ డొనేషన్ క్యాంపును వరంగల్ జిల్లా నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీ పరివార్ ఆధ్వర్యంలో టీచర్స్, వాలంటీర్స్, సాధకులు నిర్వహించిన కార్యక్రమంలో 15 యూనిట్ ల రక్తాన్ని దానం చేశారు. రక్తదానం చేసిన వారిని నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నర్సంపేట సూపరిండెంట్ డాక్టర్ కిషన్ లు ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. ఇంచార్జ్ సదానందం బాపూజీ మాట్లాడుతూ శ్రీ పరివార్ ఆధ్యాత్మిక సేవా సంస్థ వారు గత 25 సంవత్సరాలుగా యోగా వ్యక్తిత్వ వికాస తరగతులతో పాటు వివిధ సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దానిలో భాగంగానే ఈ రక్తదానం కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ పరివార్ టీచర్ నర్సంపేట ఇంచార్జ్ సదానందం బాపూజీ, శ్రీ పరివార్ ఆఫీస్ మేనేజర్ వంశీకృష్ణ బాపూజీ, ట్రైనీ టీచర్ నరేంద్రచారి బాపూజీ, వాలంటీర్స్ నరేష్, రోజా, భేతి విశ్వబందు (భాస్కర్) యాకాంబ్రం, రణదీప్, మహేష్, వేణు, అశోక్, రాజు, రాంరాజ్ లు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి 15% శాతం నిధులు కేటాయించాలి

**ఏబీవీపీ నర్సంపేట నగర కార్యదర్శి రాకేష్.**




**నర్సంపేట, మార్చి 12 తరంగాలు:**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సంద్భంగా ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నర్సంపేట నగర కార్యదర్శి రాకం రాకేశ్ పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎన్నికలకు ముందు విద్యార్థులను, ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దాన్నుకున్నారు. కానీ గెలిచాక ఆరు గ్యారంటీలు పక్కనపెట్టి పనికిమాలిన రాజకీయాలు చేస్తుంది అని మండి పడ్డారు. అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించకపోతే క్యాంప్ కార్యాలయాలు ముట్టడిస్తామని అలాగే తరువాత జరిగే పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జయముఖి కలశాల ప్రెసిడెంట్ ప్రణయ్, సాయి, అభిరామ్, అనదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణవేదన వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ మోహన్ జీ బానోత్

**కర్ణ వేదన చిన్నారిని ఆశీర్వదించిన బానోత్ మోహన్**



**మహబూబాబాద్ జిల్లా మార్చి 12 తరంగాలు:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం జగత్రావుపేట గ్రామానికి చెందిన తేజావత్ అంజలి - విజయ్ దంపతుల కుమార్తె మైతిలి- కర్ణవేదన వేడుక గట్టుముసలమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ఆత్మీయ ఆహ్వానాన్ని స్వీకరించి హాజరైన బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ మోహన్ జీ బానోత్ ఆ చిన్నారిని ఆశీర్వదించి, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తేజావత్ అంజలి - విజయ్ దంపతుల కుమారుడు రిషి నాయక్, జగత్రావుపేట మాజీ సర్పంచ్ కారం భాస్కర్, ఉపసర్పంచ్ మాలోత్ మోహన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తాటి నరసింహరావు, మహంకాళి నరసింహచారి, రాజు, చిట్టి, చిన్ని, తులస, వీరన్న, శ్రీను, రఘు, మోహన్, సతీష్, శోభన్, రామచంద్రు, రాజేష్, వెంకన్న, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షల్లో పదికి పది ప్రతి విద్యార్థి సాధించాలి..

**-దయానంద్**

**-ఆశా స్వచ్చంద సేవా సంస్థ ద్వారా 10 విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ బహుకరణ.**

**-మండల పదవ తరగతి విద్యార్థులకు 355 పరీక్ష కిట్లు అందజేత.**

**-ప్రతి విద్యార్థి పదికి పది సాధించేలా ప్రయత్నం చేయాలి.**

**-రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.**





**కల్లూరు, మార్చి 12 తరంగాలు:**
ఖమ్మం జిల్లా, కల్లూరు పట్టణం - సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల పాఠశాల నందు ఏర్పాటుచేసిన ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ వారి పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష కిట్టు (ఫ్యాడ్, పెన్నులు, పెన్సిల్స్) బహుకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరయ్యారు . కల్లూరు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలోని సుమారు 355 మంది 10 వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు సత్తుపల్లి ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్లు, స్కేల్ లు అందించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ . ఆశా స్వచ్ఛంగా సేవా సంస్థ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను పలువురు కొనియాడారు.. డాక్టర్ దయానంద్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు 10 వ తరగతి లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ, మంచి ర్యాంకులు సాధించాలని విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ ప్యాడ్ గిఫ్ట్ గా మీకు అందియడం జరుగుతుంది అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఎందరో ఈ దేశంలో గొప్ప గొప్ప స్థాయికి ఎదిగారని మీరు కూడా ముందు ముందు మంచి భవిష్యత్తులో నిలబడాలని కోరుకుంటూ నా భార్య మీ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , నేను ఈ ప్యాడ్లు అందిస్తున్నాం.... మేము గెలిచిన తర్వాత ఈ నియోజకవర్గంలో విద్య, వైద్యం, రైతు అనే నినాదంతో ముందుకు సాగటం జరుగుతుందనీ , కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో, గురుకుల పాఠశాలలో కాస్మోటిక్ మెస్ చార్జీలు పెంచడం జరిగిందనీ , తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థినీ విద్యార్థులకు అద్భుతమైన అవకాశాలు కల్పిస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా చిన్నారులు నృత్య ప్రదర్శన, ఉపాధ్యాయుల పాటలతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేంద్ర గౌడ్, ఎమ్మార్వో పులి సాంబశివుడు, ఎంఈఓ, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, లక్కినేని కృష్ణ , కల్లూరు మండల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, కల్లూరు మండలం, పట్టణ కాంగ్రెస్ నాయకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ఆధ్వర్యంలో మూడవ రోజు రిలే నిరాహార దీక్షలు

**-మాదిగల ద్రోహి రేవంత్ రెడ్డి ఖబర్దార్**



**మార్చి 12 తరంగాలు: వనపర్తి జిల్లా**
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూపు1,గ్రూపు2,గ్రూపు3 లతో పాటు అన్ని రకాల ఉద్యోగా పరీక్ష ఫలితాలను నిలుపుదల చేయాలి...
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి...
కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టం వచ్చేంత వరకు ఎలాంటి పరీక్ష ఫలితాలను విడుదల చేయద్దని ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా మండలంలో ఎమ్మార్పిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మచ్చ తిరుపతి మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి మండల అధ్యక్షులు అధ్యక్షతనలో జరిగే రిలే నిరాహార దీక్షలను గంధం కృష్ణయ్య మాదిగ వి హెచ్ పి ఎస్ వనపర్తి పట్టణ అధ్యక్షులు ప్రారంభించారు.. .అనంతరం ఈ దీక్షల పాల్గొన్న కొమ్ము చెన్నకేశవులు మాదిగ మాట్లాడుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ గత సంవత్సరం ఆగస్టు 01న సుప్రీంకోర్టు వర్గీకరణ రాష్టాలు చేసుకునే అవకాశం ఉందని చెపిన వెంటనే నిండు అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి వర్గీకరణ అమలు చేయకుండా మాదిగలను మోసం చేస్తున్నాడు...డా. జస్టిస్ షమిమ్ అక్తర్ కమిషన్ లో లోపాలను సవరణ చేసి ఈ తెలంగాణ రాష్టంలో మాదిగలు ముప్పై రెండు లక్షలకుపై ఉన్న మాదిగలకు రావాల్సింది 11./. శాంతం కానీ 9./.నిర్ణయంచి మాదిగలను తక్కువ జనాభా చూపెడుతూ మాకు రావాల్సిన వాటాను మాల కులాన్నికి దొచిపెడుతుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం....ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేయక ముందే గ్రూపు1,గ్రూపు2,గ్రూపు3లతో పాటు ఇతర అన్ని ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్న ప్రభుత్వం వాటిని వెంటనే వాయిదా వేయాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తాం...ఈ కార్యక్రమంలోతగుల వెంకటస్వామి మాదిగ ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు వి గోవిందస్వామి మాదిగ అ వనపర్తి మండల ఉపాధ్యక్షులు మిద్దె నాగన్న మాదిగ జానపద కళాకారుడు చనగల రాములు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు గంధం లక్ష్మయ్య విహెచ్ పిఎస్ నాయకులపి శ్రీనివాసులు నాయుడు విహెచ్ పి ఎస్ మండల ఉపాధ్యక్షులు నాగశేషు వి హెచ్ పి ఎస్ నాయకులు వీరపాగ శివాజీ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మూలాలకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్తున్నాం

**-సిఎం ప్రజావాణి సక్సెస్ రేటు 66 శాతం**

**-సిఎం ప్రజావాణి పట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగింది**

**-రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**




**వనపర్తి,మార్చి 12 తరంగాలు:**
సమస్య మూలాలకు వెళ్లి ఆ సమస్య పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తే సంపూర్ణ ఫలితం లభిస్తుందని, సీఎం ప్రజావాణిలో ఇదే తరహా పద్ధతిని తాము అనుసరిస్తున్నామని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. బుధవారం ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి లో "" సిటిజన్ సెంట్రిక్ గవర్నెన్స్ ు ది రోల్ అఫ్ ప్రజావాణి అండ్ ప్రజా పాలన ఇన్ తెలంగాణ "" అనే అంశంపై జరిగిన సింపోసియంలో చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో సీఎం ప్రజావాణి అధికారులు, సిబ్బంది అంకితభావంతో బాధ్యతలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహించే ప్రజావాణి ఇప్పటివరకు 110 వారాలు పూర్తి చేసుకుందని, ఇప్పటివరకు 92,072 దరఖాస్తు వచ్చాయని, అందులో వివిధ సమస్యలపై 53,303 దరఖాస్తులు రాగా అందులో 35,001 దరఖాస్తులను పరిష్కరించినట్లు చిన్నారెడ్డి వివరించారు. దరఖాస్తులు సక్సెస్ రేటు 66% ఉందని ఆయన తెలిపారు. మిగతా 38,769 దరఖాస్తులు వివిధ పథకాల కోసం రావడంతో వాటిని పరిష్కరించేందుకు సంబంధిత శాఖ అధికారులకు పంపినట్లు చిన్నారెడ్డి పేర్కొన్నారు. సీఎం ప్రజావాణి పట్ల ప్రజల్లో నమ్మకం పెరిగిందని ప్రజావాణి కి వెళితే సమస్యకు పరిష్కారం లభిస్తుందని ప్రజల్లో విశ్వాసం కలుగుతోందని ఇది కదా ప్రజాపాలన అని చిన్నారెడ్డి అన్నారు. దరఖాస్థులలో ఎక్కువ శాతం ఇళ్ల కోసం, రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం వస్తున్నాయని, ధరణి లోపాలపై కూడా చాలా దరఖాస్తులు వస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజావాణిలో పకడ్బందీగా సిస్టం ఏర్పాటు చేశామని, శాఖల వారీగా డెస్క్ ఆఫీసర్స్, నోడల్ ఆఫీసర్స్, స్టేట్ నోడల్ ఆఫీసర్, ఆన్లైన్ ద్వారా ఆయా శాఖలకు దరఖాస్థులు పంపించి మానిటరింగ్ చేసే డెస్క్, ట్రాకింగ్ డెస్క్ వ్యవస్థ పనిచేస్తోందని చిన్నారెడ్డి వివరించారు. ధరఖాస్థులు తాము స్వీకరించడమే కాకుండా వాటిపై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లేడుతున్నామని చిన్నారెడ్డి తెలిపారు. ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ గారు మాట్లాడుతూ సీఎం ప్రజావాణిని ప్రతిస్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో క్షేత్ర స్థాయిలోనే సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోనున్నట్లు దివ్య పేర్కొన్నారు. హైడ్రా కమీషనర్ వీ. రంగనాధ్ మాట్లాడుతూ చెరువులు, కుంటలు, నాలాలను చెరబట్టిన వారిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కలిగిస్తున్నామని, ప్రభుత్వ భూములు, ఆస్తులను కబ్జా చేస్తే సహించేది లేదని రంగనాధ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ హెడ్ కెప్టెన్ లింగాల పాండురంగా రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

# పసిడి ప్రియులకు అలర్ట్.. తగ్గిన బంగారం, వెండి ధరలు..

సిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు జరుగుతుంటాయి. అయితే.. ధరలు ఒక్కోసారి పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతుంటాయి.. కాగా.. గత కొంతకాలం నుంచి బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. కనీవినీ ఎరుగని విధంగా రేట్లు దూసుకెళ్తున్నాయి.. తాజాగా గోల్డ్, సిల్వర్ ధర స్వల్పంగా తగ్గింది. బుధవారం (12 మార్చి 2025) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.80,190, 24 క్యారెట్ల పదిగ్రాముల గోల్డ్ ధర రూ.87,480 గా ఉంది. వెండి కిలో ధర రూ.97,900 గా ఉంది. కాగా.. దేశీయంగా బంగారం 10 గ్రాములపై రూ.10, వెండి కిలోపై రూ.100 మేర ధర తగ్గింది.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఒకసారి చూడండి..



**బంగారం ధరలు..**

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.80,190, 24 క్యారెట్ల ధర రూ.87,480 గా ఉంది.

విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.80,190, 24 క్యారెట్ల ధర రూ.87,480 గా ఉంది

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.80,340, 24 క్యారెట్ల ధర రూ.87,630 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.80,190, 24 క్యారెట్ల ధర రూ.87,480 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.80,190, 24 క్యారెట్ల రేటు రూ.87,480 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.80,190, 24 క్యారెట్ల ధర రూ.87,480 గా ఉంది.

**వెండి ధరలు..**

హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,06,900

విజయవాడ, విశాఖపట్నంలో రూ.1,06,900

ఢిల్లీలో వెండి కిలో ధర రూ.97,900 లుగా ఉంది.

ముంబైలో రూ.97,900 గా ఉంది.

బెంగళూరులో రూ.97,900లుగా ఉంది.

చెన్నైలో రూ.1,06,900 లుగా ఉంది.

## యమహా నయా బైకు

**ధర రూ.1.44 లక్షలు**



**చెన్నై, మార్చి 12**

ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ యమహా మోటర్..దేశీయంగా అత్యంత ప్రజాదరణ పొందిన మోటర్‌సైకిల్ ఎఫ్‌జెడ్-ఎస్-ఎఫ్ఐ హైబ్రిడ్ నయా మాడల్‌ను పరిచయం చేసింది. ఈ బైకు ధర రూ.1.44 లక్షలు(చెన్నై షోరూంనకు సంబంధించినవి). పాత మాడల్‌తో పోలిస్తే నయా మాడల్‌లో టెక్నాలజీ పరంగా అప్‌గ్రేడ్ చేసి విడుదల చేసింది. 149 సీసీ బ్లూకోర్ ఇంజిన్‌తో తయారైన ఈ బైకు ఓబీడీ-2బీ స్టాండర్డ్, స్మార్ట్ మోటర్ జనరేటర్, స్టాప్-స్టార్ట్ ఎకోసిస్టమ్ వంటి ఫీచర్స్ ఉన్నాయి.ఓబీడీ-2బీ అంటే సెన్సార్ పనితీరు మెరుగుపడటంతోపాటు ఇంజిన్ పనితీరును డ్రైవింగ్ సమయంలోనే గుర్తించవచ్చును. దేశీయంగా ఎఫ్‌జెడ్ బ్రాండ్ నాటుకుపోయిందని, ప్రతి జనరేషన్‌కు నచ్చే విధంగా పలు మాడళ్లను రూపొందించినట్లు, ఇదే క్రమంలో యువత కోరుకుంటున్న విధంగా ఈ మాడల్‌ను తీర్చి దిద్దినట్లు కంపెనీ చైర్మన్ ఒటానీ తెలిపారు.

# ఇండస్‌ఇండ్ లెక్కల్లో 2,100 కోట్లు తేడా

**-రివేటివ్ పోర్ట్‌ఫోలియోలో బయటపడ్డ వైనం**

**-ఒక్కరోజే 27 శాతానికిపైగా పడిపోయిన బ్యాంక్ షేర్ విలువ**

**న్యూఢిల్లీ, మార్చి 12:**

దేశంలోని టాప్-5 ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో ఒకటైన ఇండస్‌ఇండ్ బ్యాంక్ లెక్కల్లో ఏకంగా రూ.2,100 కోట్ల తేడా బయటపడింది. గత ఏడాది డిసెంబర్ నాటికున్న బ్యాంక్ నికర విలువలో ఇది దాదాపు 2.35 శాతానికి సమానం కావడం గమనార్హం. కాగా, డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో ఈ వ్యత్యాసాన్ని బ్యాంక్ గుర్తించింది. నిరుడు సెప్టెంబర్, అక్టోబర్ అకౌంటింగ్‌లో తప్పుల్ని కనుగొన్నామని, గత వారమే ఈ విషయాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా




(ఆర్బీఐ)కు ప్రాథమికంగా తెలియపర్చామని బ్యాంక్ సీఈవో, ఎండీ సుమంత్ కత్‌పాలియా తాజాగా తెలిపారు. అయితే బ్యాంక్ లాభాలు, మూలధనం దృష్ట్యా సదరు రూ.2,100 కోట్లను సర్దుబాటు చేసుకునే సామర్థ్యం తమకున్నదని చెప్పినా.. స్టాక్ మార్కెట్లలో మదుపరుల భయాలను అడ్డుకోలేకపోయారు.మంగళవారం ట్రేడింగ్‌లో అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)ల్లో 27 శాతానికిపైగా ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్ విలువ దిగజారింది. బీఎస్ఈలో 27.17 శాతం కోల్పోయి రూ.655.95 వద్ద ముగియగా, ఒకానొక దశలో 52 వారాల కనిష్ఠాన్ని తాకుతూ రూ.649కి పతనమైంది. ఎన్ఎస్ఈలోనూ 27.06 శాతం నష్టపోయి రూ.656.80 వద్ద నిలిచింది. నిజానికి సోమవారమే ఈ సమాచారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలియపర్చగా.. లెక్కల్లో అసలు తేడా ఎంతన్నది వచ్చే నెల్లోగానీ తెలియకుండా ఉన్నది. ఓ బయటి ఏజెన్సీతో బ్యాంక్ విచారణ జరిపిస్తున్నది. ఆ నివేదిక వస్తేగానీ అకౌంటింగ్‌లో కచ్చితమైన వ్యత్యాసం వెలుగుచూడదు.

# ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్-3కి రోహిత్ శర్మ.. మెరిసిన కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా..!

ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మూడోస్థానానికి చేరుకున్నాడు. చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో బ్యాట్‌తో రాణించిన విషయం తెలిసిందే. 76 పరుగులు చేసి టీమిండియా గెలుపులో కీలకపాత్ర పోషించిన హిట్‌మ్యాన్.. బుధవారం విడుదలైన ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో రెండుస్థానాలు మెరుగుపరుచుకొని మూడోస్థానానికి చేరాడు. వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 784 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. సీనియర్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఒక స్థానం దిగజారి.. ఐదోస్థానానికి చేరుకున్నాడు.ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ దుబాయిలో జరిగింది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ శర్మ 41 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేశాడు. ఏడు ఫోర్లు, మూడు సిక్సర్లు బాదాడు. ఈ ఇన్నింగ్స్‌తో న్యూజిలాండ్‌పై భారత్ నాలుగు వికెట్ల తేడాతో గెలిచి.. చాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను చేసింది. ఈ మ్యాచ్‌లో విరాట్ ఒక పరుగు చేయగా.. శుభ్‌మన్ గిల్ 31 పరుగులు చేశాడు. ఇక శ్రేయాస్ అయ్యర్ 8వ స్థానంలో కొనసాగుతున్నాడు. వన్డే ర్యాకింగ్స్ బ్యాటింగ్ విభాగంలో టాప్-5లో ముగ్గురు భారత ఆటగాళ్లు ఉండడం విశేషం. ఇక పాకిస్తాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజం రెండోస్థానంలో ఉన్నాడు. ఇక




బౌలర్లలో టీమిండియా స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా సైతం ర్యాంకింగ్స్‌లో మెరిశారు. కుల్దీప్ యాదవ్ రెండుస్థానాలు మెరుగుపరుచుకొని మూడోస్థానానికి చేరుకున్నాడు. రవీంద్ర జడేజా సైతం మూడుస్థానాలు మెరుగుపరుచుకొని పదో స్థానంలో నిలిచాడు. శ్రీలంకకు బౌలర్ మహీష్ తీక్షణ అగ్రస్థానంలో ఉన్నాడు. అతని ఖాతాలో 680 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. రెండోస్థానంలో న్యూజిలాండ్ కెప్టెన్ మిచేల్ శాంట్నర్ ఉండగా.. కేశవ్ మహరాజ్ (సౌతాఫ్రికా), బెర్నార్డ్ మార్టినస్ స్కోల్జ్ (నమీబియా), మ్యాట్ హెన్రి (న్యూజిలాండ్), రషీద్ ఖాన్ (ఆఫ్ఘనిస్తాన్), గుడాకేష్ మోటీ (వెస్టిండిస్), షాహిన్ ఆఫ్రిది (పాకిస్తాన్) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

# స్పోర్ట్స్

## ఇండియా ఏ జట్టుతో ఇంగ్లండ్ వెళ్లనున్న కోచ్ గౌతం గంభీర్ !



**న్యూఢిల్లీ**

టీమిండియా మెన్స్ క్రికెట్ జట్టు కోచ్ గౌతం గంభీర్ కొత్త పాత్రను పోషించే అవకాశాలు ఉన్నాయి. ఇంగ్లండ్‌లో పర్యటన చేపట్టనున్న ఇండియా ఏ జట్టుకు కోచ్‌గా గంభీర్ బాధ్యతలు చేపట్టే ఛాన్సు ఉన్నది. జూన్‌లో సీనియర్ జట్టు కూడా అయిదు టెస్టుల మ్యాచ్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ వెళ్లనున్న విషయం తెలిసిందే. అయితే దానికి ముందే ఇండియా ఏ జట్టు ఆ దేశానికి వెళ్లనున్నది. ఇండియా ఏ జట్టుకు నిర్దేశిత కోచ్ లేకపోవడం వల్ల ఆ బాధ్యతలు కూడా గంభీరే చూసుకునే అవకాశాలు ఉన్నాయి. ఇండియా అండర్ 19 జట్టుకు కూడా గంభీరే కోచింగ్ బాధ్యతలు చేపడుతారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.దుబాయ్‌లో ఇటీవల ముగిసిన చాంపియన్స్ ట్రోఫీలో ఇండియా విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. ఆ జట్టుకు కోచ్‌గా గౌతం గంభీర్ బాధ్యతలు నిర్వర్తించాడు. టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన ఏడు నెలల్లోనే ఐసీసీ ట్రోఫీని సాధించిన కోచ్‌గా గంభీర్ రికార్డు సొంతం చేసుకున్నాడు. సాధారణంగా ఇండియా ఏ, లేదా అండర్ 19 జట్లకు.. నేషనల్ క్రికెట్ అకాడమీ డైరెక్టర్లు కోచ్ పాత్రను పోషిస్తుంటారు. ఒకవేళ గంభీర్ కనుక ఆ టూర్‌కు అబ్జర్వర్‌గా వెళ్తే, అప్పుడు వీవీఎస్ లక్ష్మణ్ .. ఇండియా ఏ జట్టుకు ప్రధాన కోచ్‌గా కొనసాగే అవకాశాలు ఉన్నాయి. రిజర్వ్ ఆటగాళ్లను గుర్తించే ప్రక్రియలో గంభీర్ .. ఇండియా ఏ టూర్‌కు వెళ్తారన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఆస్ట్రేలియా టూర్ నుంచి వచ్చిన తర్వాత బీసీసీఐతో ఈ అంశంపై గంభీర్ చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఇండియా ఏ జట్టు ఆటగాళ్లను గంభీర్ పరీక్షించనున్నాడు. ఇండియా ఏ జట్టుతో వీలైనన్ని టూర్లు చేపట్టాలని బీసీసీఐని గంభీర్ కోరినట్లు కూడా తెలుస్తోంది.

# రాహుల్‌కు ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్సీ ఆఫర్

**నో చెప్పిన కేఎల్ రాహుల్**

ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తిరిగి వచ్చిన తర్వాత కెఎల్ రాహుల్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. కెప్టెన్సీకి నో చెప్పాడు. కెఎల్ రాహుల్ తీసుకున్న ఈ నిర్ణయం ఐపీఎల్ కెప్టెన్సీకి సంబంధించినది. ఐపీఎల్ 2025లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్ ఆఫర్‌ను రాహుల్ తిరస్కరించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ రాహుల్‌కు కెప్టెన్సీని ఆఫర్ చేసిందని, దానిని అతను అంగీకరించలేదని నివేదిక పేర్కొంది. కెఎల్ రాహుల్ కెప్టెన్సీ ఆఫర్‌ను తిరస్కరించాడు. ఆటగాడిగా జట్టుకు మరింత సహకారం అందించాలనుకుంటున్నానని చెప్పాడు. కెఎల్ రాహుల్ జట్టు కెప్టెన్సీకి నిరాకరించిన తర్వాత, ఇప్పుడు అక్షర్ పటేల్ ఢిల్లీ ఫ్రాంచైజీకి




నాయకత్వం వహించవచ్చని వార్తలు వస్తున్నాయి. ఎందుకంటే కెప్టెన్సీ ఈ రెండు పేర్ల మధ్యే జరిగింది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ రూ.14 కోట్లకు బిడ్డింగ్ చేసి కేఎల్ రాహుల్‌ను కొనుగోలు చేసింది. రాహుల్‌కు గతంలో ఐపీఎల్‌లో కెప్టెన్‌గా పనిచేసిన అనుభవం ఉంది. 2020-21లో పంజాబ్ కింగ్స్‌కు కెప్టెన్‌గా, 2022 నుండి 2024 వరకు లక్నో సూపర్ జెయింట్స్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. అతను ఢిల్లీలో చేరినప్పుడు కెప్టెన్సీ రేసులో అతడి పేరు ముందంజలో ఉంది. ఇప్పుడు రాహుల్ ఆటగాడిగా మాత్రమే ఆడాలనుకుంటున్నట్లు మీడియా నివేదికలు పేర్కొన్నాయి. రాహుల్ తీసుకున్న ఈ నిర్ణయం ఢిల్లీకి కూడా పని చేస్తుంది. ఐపీఎల్‌లో అత్యంత స్థిరంగా రాణిస్తున్న ఆటగాళ్లలో రాహుల్ ఒకరు. 2018 నుండి 2024 వరకు ఆడిన 7 ఐపీఎల్ సీజన్లలో 6 లో తను 500 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేశాడు. రాహుల్ కెప్టెన్ కాకపోతే అక్షర్ కెప్టెన్ కావడం ఖాయం. కానీ సమస్య ఏమిటంటే రాహుల్ లాగా అతనికి ఐపీఎల్‌లో కెప్టెన్సీ అనుభవం పెద్దగా లేదు. ఆటగాడిగా అతను బ్యాటింగ్, బౌలింగ్ రెండింటితోనూ చాలాసార్లు తనను తాను నిరూపించుకున్నారు. కానీ అతను ఇంకా కెప్టెన్‌గా తనను తాను




## ఓటీటీలోకి ముఫాసా: ది లయన్ కింగ్'

హాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'ముఫాసా: ది లయన్ కింగ్' ఓటీటీలోకి రాబోతుంది. తాజాగా ఈ సినిమా ఓటీటీ అప్‌డేట్‌ని ప్రకటించారు. 'ది లయన్ కింగ్' సినిమాకు ప్రీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా ఇండియాలోనే దాదాపు రూ.100 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక తెలుగులో ముఫాసా అనే రాజు పాత్రకు మహేశ్ బాబు డబ్బింగ్ చెప్పగా.. బాలీవుడ్ హిందీ వెర్షన్‌కి షారుఖ్ ఖాన్ డబ్బింగ్ చెప్పాడు. ముఫాసా కొడుకు పాత్ర అయిన సింబా పాత్రకు షారుఖ్ కొడుకు ఆర్యన్ ఖాన్ డబ్బింగ్ చెప్పాడు.ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో ఈ చిత్రం మార్చి 26 నుంచి తెలుగుతో పాటు ఇంగ్లీష్, హిందీ, తమిళం భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది.

## రాబిన్‌హుడ్‌లో క్రికెటర్ డేవిడ్ వార్నర్




హిట్టు ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా వరుస సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు నటుడు నితిన్. ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్నాడు. భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. యితే సినిమాలో ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ నటించబోతున్నాడని చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. డేవిడ్ ఈ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. అయితే రాబిన్ హుడ్ ప్రమోషన్స్‌లో డేవిడ్ వార్నర్ కూడా పాల్గొంటాడని దర్శకుడు వేణు తాజాగా తెలిపాడు. ఇక డేవిడ్ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌లో పాల్గొంటాడ లేదా నేరుగా ప్రీ రిలీజ్ వేడుకకు వస్తాడా అనేది తెలియాల్సి ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల డేటింగ్

### కోడలుపై ఆర్యన్ తల్లి వ్యాఖ్యలపై చర్చ




బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్ , నటి శ్రీలీల డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొన్ని రోజుల నుంచి బీటౌన్‌లో ప్రచారం జరుగుతోంది. కార్తిక్ ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలు తెరపైకి వచ్చాయి. ఇదిలాఉండగా, తమ ఇంటికి ఎలాంటి అమ్మాయి కోడలిగా రావాలో తెలియజేస్తూ కార్తిక్ ఆర్యన్ తల్లి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఐఫా' వేడుకల్లో పాల్గొన్న ఆమెను నిర్మాత కరణ్‌జోహార్ కాబోయే కోడలి గురించి ప్రశ్నించారు. 'ఒక మంచి వైద్యురాలు మా ఇంటికి కోడలిగా రావాలని మేమంతా కోరుకుంటున్నాం' అని ఆమె తెలిపారు.నటిగా రాణిస్తోన్న శ్రీలీల.. ప్రస్తుతం ఎంబీబీఎస్ చదువుతోన్న విషయం తెలిసిందే. చదువుతోపాటే కెరీర్‌లోనూ కొనసాగడంపై ఎన్నో సందర్భాల్లో ఆమె ఆనందం వ్యక్తంచేశారు. కార్తిక్ – శ్రీలీల డేటింగ్‌లో ఉన్నారంటూ ప్రచారం జరుగుతోన్న వేళ హీరో తల్లి వ్యాఖ్యలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. శ్రీలీలను ఉద్దేశించే ఆమె ఈ వ్యాఖ్యలు చేశారని పలువురు భావిస్తున్నారు.

దక్షిణాదిలో హీరోయిన్‌గా గుర్తింపుతెచ్చుకున్న శ్రీలీల.. బాలీవుడ్‌లో తన సత్తా చాటుకునేందుకు సిద్ధమయ్యారు. అనురాగ్ బసు దర్శకత్వంలో ఆమె ఓ సినిమా చేస్తున్నారు. ఆ సినిమాలో కార్తిక్ ఆర్యన్ హీరోగా నటించడం విశేషం. ఈ సినిమా చిత్రీకరణ సమయంలోనే కార్తిక్ – శ్రీలీల మధ్య పరిచయం ఏర్పడిందని.. దీంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ కొంతమంది మాట్లాడుతున్నారు. మరికొంతమంది మాత్రం వాళ్లది కేవలం స్నేహం మాత్రమేనని.. ఆ స్నేహంతోనే ఆమెను ఆయన ఇంటికి ఆహ్వానించారని అనుకుంటున్నారు. మరోవైపు, ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారిన ఈ డేటింగ్ కథనాలపై నటీనటులు ఎక్కడా స్పందించలేదు. గత ఏడాది వరుస చిత్రాలతో బిజీగా ఉంది. అలాగే పరాజయాలు చవిచూసింది. అయినా ఆఫర్లకు కొదవేం లేదు. ఇప్పుడు కూడా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అరడజను సినిమాలున్నాయి. బాలీవుడ్ హీరో కార్తిక్ ఆర్యన్‌తో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతుందనీ, డేటింగ్ చేస్తుందని వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. కార్తిక్‌తో కలిసి ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలు తెరపైకి వచ్చాయి. అయితే ఈ గాసిప్పులపై శ్రీలీల ఎక్కడా స్పందించలేదు.

## అప్పుడు కొడుకుతో.. ఇప్పుడు తండ్రితో..





ఒకప్పుడు టాలీవుడ్ ను ఏలిన హీరోయిన్స్ లో పూజా హెగ్డే ఒకరు. ఒక లైలా సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇక ఇచ్చింది. నాగ చైతన్య హీరోగా నటించిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేస్తుంది. కెరీర్ బిగినింగ్ లో పద్దతిగా నటించింది. ఆతర్వాత గ్లామర్ డాల్ గా మారిపోయింది. అల్లు అర్జున్ హీరోగా నటించిన డీజే సినిమాలో ఏకంగా బికినీ లో కనిపించి మెప్పించింది. ఆతర్వాత తన అందాలతో మెప్పిస్తుంది. ఇక పూజా హెగ్డే తక్కువ సమయంలోనే స్టార్ గా మారింది. అలాగే తెలుగులో దాదాపు అందరు స్టార్ హీరోలతో కలిసి నటించింది ఈ అమ్మడు. కాగా ఇప్పుడు ఈ చిన్నది ఓ స్టార్ హీరోతో కలిసి నటిస్తుందని తెలుస్తుంది.ఇప్పటికే పూజా ఎంతో మంది యంగ్ హీరోలతో కలిసి నటించింది.. ఇప్పుడు సీనియర్ హీరోయిన్స్ తో రొమాన్స్ చేయడానికి రెడీ అవుతుందని తెలుస్తుంది. కాగా అప్పుడు కొడుకుతో కలిసి నటించిన పూజా హెగ్డే ఇప్పుడు తండ్రి రొమాన్స్ చేయడానికి రెడీ అవుతుందని టాక్ వినిపిస్తుంది. ఇంతకూ ఆ సీనియర్ హీరో ఎవరో తెలుసా టాలీవుడ్ కింగ్ నాగార్జున. పూజా హెగ్డే అక్కినేని యంగ్ హీరోలతో నటించిన విషయం తెలిసిందే. నాగ చైతన్యతో ఒక లైలా కోసం, అఖిల్ తో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ సినిమాలో నటించింది.కాగా ఇప్పుడు నాగార్జునతో పూజా హెగ్డే కలిసి నటిస్తుందని టాక్ వినిపిస్తుంది. లోకేష్ కానగరాజ్ దర్శకత్వంలో కూలి సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో సూపర్ స్టార్ రజినీకాంత్, అక్కినేని నాగార్జున నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఈ సినిమాలో పూజా హెగ్డే కూడా నటిస్తున్నట్టు అనౌన్స్ చేశారు. అయితే ఈ సినిమాలో పూజా రజినీకాంత్ సరసన నటిస్తుందని వార్తలు వచ్చాయి. కానీ ఇప్పుడు ఆమె నాగార్జున సరసన కనిపిస్తుందని టాక్ వినిపిస్తుంది. మరి ఈవార్తల్లో వాస్తవమెంత అన్నది తెలియాల్సి ఉంది.

## ఇండస్ట్రీకి వచ్చి సెటిల్ కానివారికి అండ

### కిరణ్ అబ్బవరం హామీ

యువ కథనాయకుడు కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం దిల్‌రుబా. ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. రుక్సర్ థిల్లాన్ కథానాయికగా నటిస్తుండగా.. మార్చి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది చిత్రయూనిట్. అయితే ఈ వేడుకలో కిరణ్ మాట్లాడుతూ.. ఇండస్ట్రీక్రి వచ్చి ఇబ్బంది పడుతున్న వారికి నేను తోడుంటానని తెలిపాడు. హైదరాబాద్‌లోని కృష్ణ నగర్‌కి నేను వచ్చినప్పుడు నాతో పాటు 50 మంది ఉండేవాళ్లం. అందరం కలిసి పనిచేయాలని చెప్పి బావార్చి దగ్గర కలిసేవాళ్లం. స్టోరీలు చెప్పుకునేవాళ్లం. అయితే రోజురోజుకి మా సంఖ్య తగ్గి 50 నుంచి 10కి పడిపోయింది. ఇప్పుడయితే ఇద్దరు ముగ్గురు కూడా కనిపించట్లేదు. దీనికి కారణం ఏంటి అంటే అవకాశలు రావడం. అవకాశం వచ్చిన వాళ్లు ఇక్కడనే సెటిల్ అవుతారు. కానీ అవకాశలు రాకుండా అలానే మిగిలిపోయిన వాళ్లు ఇంటికివెళ్లిపోతున్నారు. సినిమాలు అంటే పేరెంట్స్‌కి కూడ నమ్మకం లేదు. అందుకే ఇండస్ట్రీక్రి వచ్చి ఇబ్బంది పడుతున్న వారికి నేను తోడుండాలి అనుకుంటున్నాను. నేను ఇప్పుడు చిన్న హీరోనే కానీ నాకు తోచినంతా సాయం చేయడం చేస్తాను. ప్రతి సంవత్సరం సినిమా అంటే పిచ్చి ఉండే 10 మంది వ్యక్తులకు నేను ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఆదుకుంటాను. కొత్త వారిని ఇండస్ట్రీలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాను. నా సినిమాలలో కూడా కొత్తవారికి అవకాశం ఇవ్వమని నిర్మాతలను అడుగుతాను. నాకంటే టాలెంట్ ఉన్నవాళ్లు చాలమంది బయట ఉన్నారు. నాకు అవకాశం వచ్చింది. మీకు రేపు అవకాశం రావచ్చంటూ కిరణ్ చెప్పుకోచ్చాడు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com